స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 46 | హైదరాబాద్ | శనివారం | 17-2-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

పుట్టకపాలో కమ్యూనిస్టుల దౌర్జన్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

నల్లగొండ జిల్లా చిన్నకొండూరు నియోజక వర్గంలోని పుట్టపాక గ్రామంలో కమ్యూనిస్టులు జరిపిన దాడి ఫలితంగా పదకొండుగురు కాంగ్రెస్ కార్యకర్తలకు గాయాలు తగిలాయి.

నల్లగొండ జిల్లాను పర్యటించివచ్చిన లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఈసంఘటనను గూర్చి తెలుపుతు కమ్యూనిస్టులు తిరిగి హింసాచర్యలకు దిగడం వారిలో పెరుగుతున్న నిరాశా నిస్పృహలకు నిదర్శనమని శాంతియుత పద్ధతుల ద్వారా ప్రజల మీట్లు సాధించలేరు కావున తిరిగి దౌర్జన్యానికి దిగుతున్నారని అన్నారు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ కే ఎక్కువ విజయావకాశాలు ఉన్నాయని తెలిపారు

పశ్చిమ బెంగాల్‌లో తొలినాటి పోలింగ్

కలకత్తా, ఫిబ్రవరి 11; నేడు పశ్చిమ బెంగాల్‌లో 44 అసెంబ్లీ 19 లోకసభ నియోజకవర్గాలలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ముప్పది లక్షల ఓటర్లలో 50 శాతం తమఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈరాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలలో ఫిబ్రవరి 25 వరకుపోలింగ్ ముగుస్తుంది. అప్పటివరకు 86 లోకసభసభ్యులు 251 అసెంబ్లీసభ్యుల ఎన్నికముగుస్తుంది. ఈనగ కేరళ అసెంబ్లీస్థానానికి పోటీ లేకుండా ఎన్నిక జరిగింది. ఈనాడు బిర్‌భూమ్‌లో 8 నియోజక వర్గాలు ముర్షిదాబాద్ నాడియా బాంకురాజిల్లాల్లో వాల్గేసి నియోజకవర్గాలు మిడ్నపూర్ లో 11 ఇరువదిరెండు పరగణాల జిల్లాలో 12 నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది.

దేశ ప్రగతిని ఏ అభివృద్ధి నిరోధక పార్టీ అడ్డగించలేదు

శ్రీ సంజీవయ్యకు 20 వేలఓట్ల మెజార్టీ అంచనా

స్వతంత్ర అభ్యర్థికి డిపాజిట్టు కూడా దక్కని పరిస్థితి ఉన్నట్లు వార్తలు

(మా ప్రత్యేక నిలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 16

కోడుమూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారము చేయుచున్న కార్యకర్తలు వివిధ ఫిర్కాలలో పర్యటించుచూ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి అఖండ విజయావకాశాలను గురించి వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య 20 వేలఓట్ల మెజారిటీతో గెలుస్తారని వారు అంచనా వేస్తున్నారు.

శ్రీ సంజీవయ్యను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుటకు వివిధ కులాల వారు ప్రజలు, కార్యకర్తలు నిర్విరామంగా కృషిచేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్య సచ్ఛీలం, త్యాగనిరతి పరిపాలనా దక్షతలవల్ల ఆయన పాలనలో ఒక్క హరిజన, వెనుకబడిన జాతులకే గాక యావదాంధ్ర ప్రజానీకానికి జరుగుచున్న ఉద్ధరణ కార్యక్రమాలను గురించి కార్యకర్తలు వివరిస్తూ, ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా వివిధ గ్రామాలలోని వేలాది ఓటర్లను అర్థించారు.

20,000 పైగా ఓట్ల మెజారిటీతో శ్రీ సంజీవయ్య గెలుపు ఖాయమని, ఆయా గ్రామాలలో ప్రజలు ప్రదర్శించుచున్న ఉత్సాహ, ఉద్రేకాలను బట్టి అంచనా వేశారు. శ్రీ కె. యస్. డేనియల్ స్మిత్, (వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ జి. కృపాలినీ (కార్యదర్శి) శ్రీ గోడి వెంకటరెడ్డి (ఉపాధ్యక్షులు) శ్రీ ఎం. నరసింహ మూర్తి (జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ పి. సి. డేనియల్ (జిల్లా క్రైస్తవ సంఘ అధ్యక్షులు) శ్రీ కె. హేమకుమార్ (జిల్లా సాంఘిక సేవా సమితి అధ్యక్షులు) యీ ప్రచార దళములో ఉన్నారు.

కోడుమూరు, ప్యాలకుర్తి, వలకూరు, గూడూరు, వెంకటగిరి; గోరంట్ల, పెదపాడు, కొత్తూరు పర్ల, లుద్దగిరి, మొదలగు గ్రామాలలో వేలాదిఓటర్లమధ్య ప్రచారం జరుగుతున్నది.

ఈ ప్రచార దళమును శ్రీ యస్. హుస్సేన్ రెడ్డి కర్నూలు జిల్లా కాంగ్రెసునాయకులు నడిపించుచున్నారు.

కోడుమూరు నియోజకవర్గములో పర్యటించు చున్న ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి సంఘాధ్యక్షులు శ్రీ యం. శేషన్న గుత్తి హరిజన శాసనసభ్యులు శ్రీ రాజారాం హరిజన మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ డి. గోవిందదాసు జిల్లా వెనుకబడిన వర్గముల సంఘ కార్యదర్శి శ్రీ వై. వి. సుబ్బయ్యనాయుడు అలూరు పంచాయతీబోర్డు మాజీ ప్రెసిడెంట్ శ్రీ బి వీరపరెడ్డి వాల్మీకి సంఘ జనరల్ కార్యదర్శి శ్రీ బి. చంద్రప్ప గ్రామాలలోని అన్నివర్గముల ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. సంజీవయ్యను గెలిపించ వలసిన అవసరమును గురించి తీవ్ర ప్రచారము సాగిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ సకల సంజీవి పేదలపాటి పెన్నిధి అయిన మా సంజీవయ్యను గెలిపిస్తాము. కాంగ్రెసును గెలిపిస్తాము. భూస్వాముల మునుగుపర్దాలు బ్రద్దలు చేస్తాము అని ముందుకు వచ్చుచున్న హరిజన గిరిజన వెనుకబడిన వర్గముల ప్రజా సమూహమును చూచి స్వతంత్ర అభ్యర్థికి డిపాజిట్టురాదని కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సంజీవయ్యకు అఖండ విజయము కలుగగలదని వారు తెలుపుతున్నారు.

పత్తికొండలో కాంగ్రెసుఅభ్యర్థికి విజయం తథ్యం

పత్తికొండ నియోజక వర్గములో కాంగ్రెసు ఎన్నికల ప్రచారమునకై పర్యటిస్తూన్న ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి సంఘాధ్యక్షులు శ్రీ యం శేషన్న ప్రతిగ్రామము వెళ్ళి హరిజనులను వాల్మీకులను వెనుకబడిన వర్గములను కలుసుకొని కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. వి. నరసప్పను గెలిపించ వలయునని శ్రీ డి. సంజీవయ్య నాయకత్వము కావాలంటే శ్రీ కె. వి. నరసప్పను గెలిపించుట అవసరమని ప్రజాభ్యున్నతికి కాంగ్రెసు ప్రభుత్వము అవసరమనీ ప్రచారము సాగిస్తున్నారు. ప్రజలు కాంగ్రెసుపై చూపుచున్న ఉత్సాహము చూచి కాంగ్రెసుకు అఖండవిజయము లభించగలదను సూచనలున్నందున స్వతంత్ర అభ్యర్థి తిరోగమనము సాగించక తప్పదని భావించబడుతున్నది.

ఎమ్మిగనూరులో పరిస్థితి

ఎమ్మిగనూరు నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నిజయ భాస్కరరెడ్డి పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నదట కోడుమూరు నియోజక వర్గములో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ డి సంజీవయ్యకు స్వతంత్ర అభ్యర్థిగా మాదిగ వ్యక్తిని పోటీ పెట్టించి అక్కడ కాంగ్రెసును ఓడించవలయునని ప్రచారము చేయుచూ యిక్కడ ఎమ్మిగనూరులో కాంగ్రెసు అభ్యర్థి అగుతకకు ఓట్లు యివ్వుమని అడుగుట న్యాయము కాదని హరిజనులు గిరిజనులు వెనుకబడిన వర్గములు విమర్శిస్తున్నారని తెలుస్తున్నది.

అధిక మెజార్టీతో కాంగ్రెసు విజయం

ఆచార్యరంగా, శ్రీపుచ్చలపల్లిసుందరయ్యకూడా ఓడగలరని శ్రీ సంజీవరెడ్డి అంచనా

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19న మూడవసారి ప్రారంభమయ్యే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయం చేకూరగలదని సంస్థకు అత్యధిక మెజారిటీ లభించగలదన్న ఆశాభావాన్ని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ వ్యక్తంచేశారు.

ఆయన హైద్రాబాద్‌లో ఒకరాత్రి గడిపి విశాఖపట్నం ప్రాంతంలో పర్యటించుటకై నేడు విమానములో బయలుదేరుతూ విమానాశ్రయంవద్ద తనను కలుసుకొన్న పత్రికా ప్రతినిధులతో మాట్లాడినప్పుడు రాష్ట్రంలో స్వతంత్ర పార్టీతో కమ్యూనిస్టులు అవమానకరమైన ఎన్నికల పొత్తుకుదుర్చుకొని కొన్నిచోట్ల ముక్కోణపు పోటీ జరిగే పరిస్థితులు కల్పించినప్పటికి అక్కడ పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థులకుఅత్యధికఓట్లతో గెలిచే అవకాశాలు వున్నాయన్నారు. కాంగ్రెసు తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు పెద్ద మెజారిటీతో గెలవగలరని విశ్వసిస్తున్నామని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. కాంగ్రెసు వాదులు ఎన్నికల ప్రచారంలో దౌర్జన్యానికి ఒడికడుతున్నారని కమ్యూనిస్టులుచేస్తున్న ఆరోపణలువాస్తవాలు కావనీ కొన్ని చావుబండు యిలాంటి సంఘటనలు జరిగినట్లు అందినకొద్దీ ఫిర్యాదులలో ఉభయులు వాటికి కారణభూతులని పేర్కొనబడటం జరిగిందని ఆయన వివరించారు. కృష్ణాజిల్లాలో తాను పర్యటన జరిపే సమయంలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలకు గురిఅయిన బాధితులను కలుసుకోవటం తటస్థించిందని శ్రీసంజీవరెడ్డి వెల్లడించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్విఘ్నంగా జరుగుటకు వీలుగా శాంతిభద్రతలను పరిరక్షించుటకై కృషిచేయవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశానని ఆయన చెప్పారు.

స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య శ్రీ ఎన్. జి. రంగా పోటీచేస్తున్న తెనాలి పార్లమెంటు స్థానం రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య పోటీచేస్తున్న గన్నవరంఅసెంబ్లీ సీటుకాంగ్రెసుఅభ్యర్థుల కైవసమయ్యే మంచిఅవకాశాలు వున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

హిమాచల్ మాజీ ముఖ్యమంత్రి డా॥ పార్మార్ శ్రీయుతులు ఎన్. నరోత్తమరెడ్డి, పెమ్మరాజు వెంకట్రావు, డా॥ ఎం ఎస్. లక్ష్మీనర్సయ్య ప్రభృతులు కాంగ్రెసు అధ్యక్షునికి విమానాశ్రయంలో వీడ్కోలు యివ్వడానికి వచ్చిన ప్రముఖులలో కలరు.

స్వతంత్రపార్టీ, జనసంఘంపై ప్రధాని నెహ్రూ తీవ్ర విమర్శ

కాంగ్రెస్‌కే ఓటువేయండని ప్రజలకు అభ్యర్థన

ముజఫర్‌పూర్, ఫిబ్రవరి 16

పుట్టి గొడుగులా వేంకొలది అభివృద్ధి నిరోధక పార్టీలు పుట్టినా దేశ ప్రగతిని నిరోధించలేవని ఇక్కడ దాదాపు ఒక లక్ష ప్రజపాల్గొన్న ప్రబహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

ప్రధాని నెహ్రూ తమ ఉపన్యాసములో స్వతంత్రపార్టీ ఇతర మత పక్షాలైన జనసంఘం రామరాజ్య పరిషత్తు హిందూ మహాసభ ముస్లింలీగ్‌లను ప్రస్తావిస్తూ కాంగ్రెసు కొన్ని ఖచ్చితమైన సిద్ధాంతాలపై నిలబడి పనిచేస్తున్నదని ప్రజలంతా కాంగ్రెసుకే ఓటు చేయాలని కోరారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు పక్షాన నిలబడుతున్న అభ్యర్థులందరి పేర్లు తాము ఎరిగి లేకున్నా ప్రజలకు తాము కాంగ్రెసుపార్టీకి ఓటు చేయాలని కోరుతున్నామని దేశాన్ని అభివృద్ధి సంక్షేమముల వైపు కాంగ్రెసు ఒక ప్రణాళిక ప్రకారము సక్రమమైన విధానం ప్రకారము తీసుకొని వెళ్ళుతున్నదని ప్రధాని నెహ్రూ వివరించారు.

మతపక్షాల విమర్శిస్తూ వీరు అభివృద్ధి నిరోధక మందూరం వంటివని ప్రస్తుత ప్రపంచాన్నిగాని భారతదేశాన్నిగాని అభివృద్ధిగా పాన చేసుకోలేకుండా ఉన్నాయని అన్నారు. ఈ రోజులలో చంద్రగోళానికి ఇతరగ్రహాలకుపోవాలని పథకాలు వేయబడుతుండగా ఈ అభివృద్ధిని రోధక పార్టీలు మన దేశాన్ని మరింత వెనక్కు తీసుకోపోదలుస్తున్నాయని అన్నారు. కుల తత్వాన్ని ప్రధాని నెహ్రూ ఖండించారు. ఇది బిహార్ లో అధికంగా ఉన్నదని ఈ తత్వం నిర్మూలింపబడకపోతే దేశం నష్టపడగలదని చెప్పారు పూర్వం లో గూడా కుల తత్వమే దేశాన్ని చాలా ఆధోగతి పాలు చేసిందని దీన్ని కూకటివ్రేళ్లతో నిర్మూలించాలని కోరారు. జనసంఘం స్వతంత్ర పార్టీలు ఈ ఇరువదవ శతాబ్దంలో గూడా పదిహేనవ శతాబ్దంలోవలె ఆలోచిస్తున్నాయన్నారు. మనకు పెట్టుబడిదారీ తత్వం కమ్యూనిజం పనికి రావని సోషలిజం కావాలని చెప్పారు దారిద్ర్య నిర్మూలనకు కాంగ్రెస్ కే ఓటువేయుమన్నారు.

19వ తేదీన రాష్ట్రంలో పోలింగ్ జరిగే నియోజక వర్గాలు

తొలిరోజు దాదాపు 85 లక్షల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశం

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

ఈనెల 19వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని 20 జిల్లాలలో 93 నియోజకవర్గాలందు పోలింగ్ జరుగుతుంది. ఈతొలి పోలింగ్ దినాన దాదాపు 85 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని అంచనా. మన రాష్ట్రములో ఫిబ్రవరి 25 తో జనరల్ ఎన్నికలు అంతమవుతాయి. మధ్యన 20వ తేదీన పోలింగు జరుగదు.

ఫిబ్రవరి 21వ తేదీన 88 నియోజకవర్గాలలోను ఫిబ్రవరి 22న 9 నియోజక వర్గాలలోను ఫిబ్రవరి 23న 79 నియోజక వర్గాలలోను ఫిబ్రవరి 24న 9 నియోజక వర్గాలలోను ఫిబ్రవరి 25న 25 నియోజక వర్గాలలోను పోలింగ్ జరుగుతుంది.

ఎన్నికలు 300 అసెంబ్లీ స్థానాలకు 43 లోకసభ స్థానాలకు జరుగుతవి. ఇప్పటివరకు 6 అసెంబ్లీస్థానాలనుకాంగ్రెసు పోటీ లేకుండా గెల్చుకున్నది. ఈఆరు నియోజక వర్గాలలో లోకసభ స్థానాలకు మాత్రమేఎన్నికలు జరుగుతవి.

ఫిబ్రవరి 19వ తేదీ సోమవారము నాడు పోలింగ్ జరుగనున్న నియోజక వర్గాలుఇవి:-

మహబూబ్‌నగరం జిల్లా:- కొల్లాపూర్ వనపర్తి మఖ్తల్ మహబూబ్ నగర్ షాద్‌నగర్.

హైద్రాబాదు జిల్లా:- మేడ్చల్ తాండూర్.

మెదక్ జిల్లా:- అందోల్ సదాశివపేట్ సంగారెడ్డి, సిద్దీపేట.

నిజామాబాద్ జిల్లా:- కామారెడ్డి బోధన్ బాలకొండ.

ఆదిలాబాద్ జిల్లా:- బోథ్, లక్షటిపేట్, సిర్పూర్.

కరీంనగర్ జిల్లా:- మంథని సుల్తానాబాద్ మెట్‌పల్లి సిరిసిల్ల కరీంనగర్.

వరంగల్ జిల్లా:- జనగామ, వర్ధన్నపేట, డోర్నకల్, ములుగు.

ఖమ్మం జిల్లా:- పాల్వంచ ఖమ్మం పాలేరు.

నల్లగొండజిల్లా:- సూర్యాపేట్ చిన్నకొండూరు మిర్యాలగూడెం భోనగిరి

శ్రీ శైలం జిల్లా:- బ్రాహ్మణతర్ల, పాతపట్నం కొత్తూరుపాలిపెంట నాగూరు నాగరికటకం షేర్‌మహమద్‌పురం.

విశాఖపట్టణం:- భోగపురం గజపతి నగరం, కనిత, శృంగవరపుకోట, మాడుగుల, పైడికాపుపేట చింతపల్లి

తూర్పుగోదావరి:- కోరుకొండ, జగ్గంపేట, తుని, కరప, పామర్రు, అమలాపురం, కొత్తపేట.

పశ్చిమ గోదావరి:- పాలకొల్లు తణుకు, కొవ్వూరు చింతలపూడి, భీమవరం.

కృష్ణాజిల్లా:- కైకలూరు, గన్నవరం కంకిపాడు మైలవరం అవనిగడ్డ.

గుంటూరు జిల్లా:- వేమూరు, తెనాలి, బాపట్ల పరుచూరు పెద్దకూరపాడు, ఫిరంగిపురం, వినుకొండ, ఒంగోలు.

నెల్లూరు జిల్లా:- దర్శి, కొండపి, కావలి, బుచ్చిరెడ్డిపాలెం, అత్మకూర్, వెంకటగిరి,

చిత్తూరు:- వడమలపేట, వేపన్ జరి, పుంగనూరు, తంబళ్లపల్లి తిరుపతి.

కడప:- కోడూరు కడప ప్రొద్దుటూరు.

అనంతపురం:- కదిరి, మడకశిర: హిందూపర్తి గూటి కల్యాణదుర్గం.

కర్నూలు జిల్లా:- కోడుమూరు డోన్ ఆలూరు, పోయిలకుంట్ల గిద్దలూరు.

ఢిల్లీకి బ్రిగేడియర్ రాజా రాక

కటాంగాలోని సమితి దళాల కమాండర్

న్యూఢిల్లీ, ఫిబ్ర 16

కటాంగాలోని సమితి సైనికదళాల కమాండర్ బ్రిగేడియర్ కె. ఎస్. రాజా భారత బ్రిగేడ్‌కుచెందిన గాయపడినవొందరు సైనికులు గతరాత్రి కాంగోనుండి యిక్కడికి వచ్చారు. ఈ విమానంలో డోగ్రారెజిమెంట్‌కు చెందిన ఒక కెప్టెన్. మృతదేహంగూడా తీసుకొనివచ్చారు. ఈకనుగుండెపోటు వల్లమరణించాడు. బ్రిగేడియర్ రాజా భారత రాజధానిలో మూడురోజుల పాటుండి కాంగోలో ఇప్పటిభారతీయ బ్రిగేడ్ ఒక సంవత్సరం గడిపినందున దానిస్థానే మరోబ్రిగేడ్‌ను పంపే విషయమై భారతప్రభుత్వంతోచర్చిస్తారు. ఈ నెలాఖరులోగా కాంగో లోని భారత రెజిమెంట్ స్థానే పనిచేయడానికై అడ్వాన్స్‌పార్టీ ఇక్కడినుండి పంపబడుతుంది. బ్రిగేడియర్ రాజా స్వదేశానికి తిరిగివచ్చే సైనికబృందంతో మళ్ళీ రాగలరు.

జనరల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు

మొత్తం 14744 మంది; రాష్ట్రాలలో పార్టీల వారీ వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

జమ్ము కాశ్మీరు శాసన సభకు పోటీచేస్తున్న అభ్యర్థుల సంఖ్యతోకలిసి లోక్ సభకూ, రాష్ట్రశాసన సభకూ పోటీచేస్తున్న మొత్తం అభ్యర్థుల సంఖ్య 14,744. 494 లోక్ సభ స్థానాలకు 1980 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 2993 శాసన సభా స్థానాలకు 12,764 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

లోక్ సభలో 507 స్థానాలున్నాయి. జమ్ము, కాశ్మీరు శాసన సభ ఆరుగురు సభ్యులను ఎన్నుకుంటుంది ఏడుగురిని నామినేట్ చేస్తారు. వారిలో ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు అండమాన్, నికోబార్ దీవులూ, లక్షదీవులూ, మినికాయ్ అమీన్ దీవులూ. దాద్రా నగర్ హవేలీ ఈశాన్య సరిహద్దు ప్రాంతం, నాగాకొండలు, ట్యూన్‌సాంగ్ ప్రాంతం వీటిమంచి తలా ఒకరిని రాష్ట్రపతి నామినేట్ చేస్తారు.

దేశంలోని మొత్తం శాసనసభా స్థానాలు 3,193 అయితే 3980 స్థానాలకు మాత్రం ఇప్పుడు ఎన్నిక జరుగుతోంది. కేరళ, (123), ఒరిస్సా (140) లలో మధ్యాంతర ఎన్నికలు జరిగాయి.

పోటీ లేకుండా ఎన్నిక

48 మంది అభ్యర్థులు రాష్ట్రశాసన సభలకు పోటీ లేకుండా ఎన్నికయ్యారు ఆ వివరాలివి.- జమ్ము కాశ్మీరు-33, ఆంధ్రప్రదేశ్-6, మధ్య ప్రదేశ్-3, మైసూరు రాజస్థాన్-1, పశ్చిమబెంగాలు-1, మద్రాసు, ఒరిస్సా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి లోక్ సభకు ముగ్గురు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నుకోబడ్డారు.

నాలుగు శాసనసభా నియోజక వర్గాలలో ఎన్నిక తర్వాత జరుగుతుంది అని ఉత్తరప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్రాలలో ఉన్నాయి.

రాష్ట్రాలవారీ వివరాలు

రాష్ట్ర శాసనసభలకు పోటీచేస్తున్న అభ్యర్థుల సంఖ్య ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ 2627. బీహారులో 1529 మంది. మధ్యప్రదేశ్‌లో 1393 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

రాష్ట్రాలలో పార్టీలవారీ వివరాలు ఇలా వున్నాయి:-

ఆంధ్రప్రదేశ్:- కాంగ్రెసు 293, కమ్యూనిస్టులు 186. ప్రజాసోషలిస్టు పార్టీ 7, జనసంఘ 70. స్వతంత్ర 143, సోషలిస్టు 14 రిపబ్లికన్ 15.

అస్సాము:- కాంగ్రెసు 103. కమ్యూనిస్టులు 31, ప్రజాసోషలిస్టు పార్టీ 53. జనసంఘ్4 సోషలిస్టులు14.

బీహార్:- కాంగ్రెసు 318, కమ్యూనిస్టులు84, ప్రజాసోషలిస్టు పార్టీ 199,

(చివర పేజీ చూడుడు)

కృష్ణాజిల్లాలో కాంగ్రెసుకు మెజార్టీ తథ్యం

కమ్యూనిస్టు అతిరథులు, స్వతంత్రపార్టీవారు నిష్క్రమించగల వాతావరణం

(మా ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 16

జనరల్ ఎన్నికలు ప్రారంభము కావడానికి ఇంకా పట్టుమని నాలుగు రోజులైనా లేకపోయినా అవిషయం ఇక్కడ ఎవ్వరికీ పెద్దగా పట్టినట్లు లేదు. అయితే ప్రచారం అసలు లేకపోలేదుగాని అట్టహాసంలేదు.

విజయవాడలాంటి పెద్ద పట్టణంలో ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి శ్రీ మరుపిళ్ళ చిట్టి ప్రతి ఓటరువద్దకూ పాదయాత్ర ద్వారా వెళ్ళి కలుసుకుంటున్నాడు ఆయన వెంట డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు, శిరిపురపు, కోటేశ్వరరావు, ముమ్మనేని వెంకటరామయ్య ప్రభృతులు వెళ్తున్నారు.

ఇంచు మించు ఈ పద్ధతినే దక్షిణ నియోజకవర్గములో ప్రజా పార్టి అభ్యర్థి శతధి ప్రకాశచంద్ర కూడా అనుసరిస్తున్నారు.

అయితే ఈజిల్లాలో ముఖ్యమైన వారు పోటీ చేస్తున్నారు అందులో మరి ముఖ్యులు 88 సంవత్సరాల వయస్సుగల ఆంధ్ర మహానాయక అగ్రగణ్యుడు శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు ఆయనకు ఎన్నికలంటే ఎప్పుడూ భయములేదు ఎందుకంటే ఆయన గెలుపు ఎప్పుడూ ఖాయమే. అయితే స్పీకరుగా ఆయన విజయవాడకు ఏమీ చేయలేదని ప్రజలు కినుక వహించారని ఒకొక్కచోట, ఒకొక్కరు ప్రచారము చేస్తున్నా అది ఆయనకు లెఖ్ఖ కాదు, ఆయనగతసారి 8 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. అప్పటి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీతడవనేని వెంకటేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వరరావును ఇప్పుడు మార్చి కమ్యూనిస్టులు విశాలాంధ్ర పత్రిక సంపాదకుడు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావును నియమించారు. శ్రీ కాళేశ్వరరావు విశాలాంధ్రనే సంపాదించారు. వీరిద్దరికీ ఇప్పుడు పోటీ- తక్కిన పార్టీవాళ్ళు వీళ్ళ ఇద్దరికీ సాయపడాల్సిందే ఎవరికి ఉన్నశక్తిని వారు ప్రదర్శించడముద్వారా. శ్రీ కాళేశ్వరరావుకు అన్నీ బాగున్నాయి వాని ఆయన ఆరోగ్యమే బాగాలేదు. అందుచేత కార్యకర్తలు కరవైనారా అనిపిస్తున్నది అయినా ఆయనకు ఎన్నికల తంత్రం బాగా తెల్సును.

పోతే స్వతంత్ర పార్టి అభ్యర్థి శ్రీ తుమ్మల పల్లి జగన్నాథం వయస్సు. అనుభవంగల లాయరు. ఆయన 8, 4 వేల వోట్లు చీల్చుతోవచ్చును అల్లాగే జనసంఘ అభ్యర్థి శ్రీ గుడివాడ రామారావు.

(చివర పేజీ చూడుడు)

నగర కార్పొరేషన్ బడ్జెట్ ఆమోదం

1962-63 సంవత్సరానికి రు. 236 వేల కొరత

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

1962-63 సంవత్సరానికి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆయవ్యయాలు సమతూకంలో ఉండేలా బడ్జెట్‌నుఆమోదించింది.

ఈ బడ్జెట్‌లో రిక్షాలపై వచ్చేఆదాయం అంచనా రు. 20 వేలకు పెంచడం, సాధారణ ఖర్చు రు. 886 వేలకు తగ్గించడం జరిగింది.

1962-63 మున్సిపల్ బడ్జెట్‌లో రు.18185194 ఆదాయం రు.-18422085 వ్యయం హైద్రాబాద్ డివిజన్‌కు రు. 3976810 ఆదాయం మరియు దాదాపు ఆదే మొత్తం వ్యయము సికింద్రాబాద్ డివిజన్‌కు చూపబడింది- ఈ విధంగా మొత్తం బడ్జెట్ లో రు. 236821 కొరత చూపడమైనది- ప్రధానమైనవరులై 1962-63లో రు. 8.47 లక్షలు ఖర్చు చేయడ మవుతుంది. నేటి కార్పొరేషన్ సమావేశానికి మేయర్ రామమూర్తి నాయుడు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టి పక్షాన బనారసిలాల్ గుప్తదే ప్రతిపాదించబడిన పబ్లిసర్వరణల కార్పొరేషన్ ఆమోదించింది. నగరజనాభా పెరుగుతుండటమే కాక కార్పొరేషన్‌కింద కొత్త ప్రాంతాలు చేర్చబడుతూండటం వల్ల వ్యయము పెరుగుతున్నదని కావున కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు క్రొత్తఆదాయాలు వెదకాలన్న కమిషనర్ సూచనను కార్పొరేషన్ స్టాండింగ్‌కమిటీ అంగీకరించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ

హైద్రాబాద్, ఫిబ్ర 16

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టరుగాబొంబాయిలోనిఇండియా రిజర్వుబ్యాంకు వ్యవసాయ పరపతి శాఖ డిప్యూటీ చీఫ్ ఆఫీసరును నామినేటుచేస్తూ లోగడచేసిన ప్రకటనను కేంద్ర గిడ్డంగులసంస్థ ఉపసంహరించుకుని ఆయన స్థానే బొంబాయిలోని ఇండియా రిజర్వుబ్యాంకు వ్యవసాయ పరపతిశాఖ జాయింట్ చీఫ్ ఆఫీసరు శ్రీ డి. సత్యనారాయణరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టరు పదవికి నామినేటు చేసింది.

న్యూఢిల్లీ, ఫిబ్ర 16

పార్లమెంటు రెండు సభలు మార్చి 12వ తేదీన సమావేశమవుతాయి. రాష్ట్రపతి ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. మార్చి 31 వ తేదీన రద్దుకాక పూర్వం లోకసభ రెండవసారు సమావేశమవుతుంది. క్రొత్త పార్లమెంటును సమావేశపరచడాన్ని గూర్చి ఒకసారు ఆమోదిస్తుంది.

విద్యార్థులారా, జాగ్రత్త!

మీలో కొందరు తోటి యువతీ యువకుల గురించి హాస్యోక్తులు వినరి - చమత్కారులమని సంతోషిస్తారు; ఇతరుల సాధారణ సంఘటనలపై విపరీత, వికృత వ్యాఖ్యానాలు చేస్తూంటారు. కాని - ఇలాంటి చాటివల్ల తోటి విద్యార్థుల, ఉపాధ్యాయుల జీవితాలను ఏ విధంగా ధ్వంసం చేయగలవో యెన్నడైనా ఆలోచించారా? ఈ అవహేళనలవల్ల కలిగే దుష్ఫలితాలను పూర్తిగా తెలుసుకోవాలంటే - మీ మిత్రులతో కలసి చూడండి:

జగపతి పిక్చర్స్‌వారి "ఆరాధన" (తెలుగు సాంఘిక చిత్రం)

కమల్, ప్యారడైజ్‌లలో

—వాణి

వార్తా స్వాతంత్ర్యంపై గోష్ఠి

భారతీయ ప్రతినిధి వర్గానికి శ్రీ సేన్ నాయకత్వం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16

వార్తా స్వాతంత్ర్యంపై యునైటెడ్ నేషన్లు న్యూఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న గోష్ఠిలో పాల్గొనే భారతీయ ప్రతినిధి వర్గానికి కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె. సేన్ నాయకత్వం వహిస్తారు. ఈగోష్ఠి ఫిబ్రవరి 20 వ తేదీన ప్రారంభమై మార్చి 5వతేదీ వరకు కొనసాగుతుంది.

ఈగోష్ఠిలో ఈక్రింది భారతీయ ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొంటారు.

రేడియో సమాచార శాఖమంత్రి డా॥ బి.వి.కేస్కర్, దేశీయ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి వైలెట్ అల్వా. న్యాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి.ఎన్. లోకుర్. రేడియో సమాచార మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ నవాబ్ సింగ్, రేడియో సమాచార మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జె. సి. మాథుర్, న్యాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి, డాక్టర్ శ్రీ ఎస్ పి. సేన్ వర్మ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ప్రిన్సిపాల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు శ్రీ ఎమ్ ఎల్ ఖంద్వాజ్, ఫ్రీప్రెస్ జర్నల్ సంపాదకులు శ్రీ ఎ.బి. నాయర్, ఇండియన్ న్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్సు సంపాదకులు శ్రీ దుర్గా దాస్, "మళయాళమనోరమ" పత్రికాప్రధాన సంపాదకులు శ్రీ కె ఎమ్. చెరియన్, "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికా సంపాదకులు శ్రీ టి. నటరాజన్. ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్ నేషనల్ స్టడీస్ డైరెక్టరు డాక్టర్ వి. అప్పాదొరై, అమృతబజార్ పత్రిక ఢిల్లీ బ్యూరోకు చెందిన శ్రీ ఎ.ఎస్. దాస్.

ఈగోష్ఠిఇతరులతో పాటు ఆసియా, దూరప్రాచ్య దేశాలకు చెందిన ఆర్థిక సంఘం క్రిందికి వచ్చే దేశాల నుంచీ, ప్రాంతాలనుంచీ వచ్చే ప్రతినిధులుకూడా పాల్గొంటారు.

ఈ వివిధ దేశాల ప్రతినిధులు తమతమ అభిప్రాయాలనూ, అనుభవాలనూ పరస్పరం తెలియజేసుకోడానికి అవకాశం కల్పించడానికీ మానవ హక్కులకు సంబంధించిన విషయాలలో మరింత జాగ్రత్త వహించడానికి ఈగోష్ఠి ఉద్దేశించబడింది.

బోధన్ చక్కెర ఫ్యాక్టరీ

చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ సందర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 16

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం.పి. పాయ్ యిటీవలే బోధన్‌లోని చక్కెర మిల్లును సందర్శించి మిల్లు కార్మికులకు చెందిన శాలనీలో నెలకొల్పబడ్డ సంక్షేమశాఖ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి తమ సంతృప్తిని వెల్లడించారు.

చక్కెరనగర్ ఫ్యాక్టరీ శాఖాధికారి సంస్థ మేనేజింగ్ అధికారి శ్రీ విఠల్ రావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాక్టరీ పారిశ్రామిక వాడ వందలకొద్దిరాలకు పెరిగిందని యిక్కడ 15 వందలు పక్కా యిండ్లు నిర్మించబడ్డాయని వీటిలో ప్రతి సంవత్సరం సంస్థ కార్మికులకు ఉచిత గృహవసతి కల్పించబడుతోందని చెప్పారు. ఈ కాలనీలో 70 పడకలుగల ఆధునిక వైద్యపరికరాలతో వైద్యచికిత్సశాల నిర్మించబడిందని వైద్యశాల నిర్వహణకు వైద్యుని నర్సులను నిబ్బందిని నియమించటం జరిగిందన్నారాయన. వైద్యాధికారి సలహా సంప్రదింపులతో శిశుసంక్షేమ కేంద్రం నిర్వహించబడుచున్నదని శ్రీ విఠల్ రావు తెలియచేశారు. చక్కెర ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకువిద్యా సౌకర్యములుకల్పించుటకై ఒక మాధ్యమిక పాఠశాల నెలకొల్పబడిందని కాలనీలో యింకా ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళు నిర్వహించబడుతున్నాయని ఆయన వివరించారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు 1960 నవంబరు 1 వ తేదీనుంచి వేతన నిర్ణయ సంఘంచేసిన సిఫార్సుల ప్రకారం జీతాలు యివ్వబడుతున్నాయని శ్రీ విఠల్ రావు చెప్పారు.

ఫిన్లండ్ అధ్యక్షుడుగా తిరిగి కెక్కొనెన్

హెల్సంకి, ఫిబ్రవరి 16

ప్రెసిడెంట్ కెక్కొనెన్ తిరిగి ఫిన్లండ్ అధ్యక్ష పదవికి ఎలక్టొరల్ కాలేజి (500 మంది సభ్యులు) నుండి ఎన్నుకోబడ్డాడు. అతడు 6 సంవత్సరాలు అధికారంలో ఉంటాడు.

జైత్ర సం॥ మాఘ శు॥ త్రయోదశి
ప 1-57 పుష్యమి రా 1-33
ఉ వ 7-43 మొ: 9-35 వరకు
(శాలివాహన శకము: 28-11-1883)
17-2 1962 శనివారము

"భూమి జయము దొడంగి పురుషుఁ డంతంతకు వృద్ధిఁ బొందు యోగనిధిఁ బొందుఁ బొగయు మిడుఁగు ఱులును నొనుఁగు లేనిశిఖలు నైన బహుల శిఖయు పగిది నసఘ."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

17 ఫిబ్రవరి 1962

శనివారము

స్వతంత్రుల ఎన్నికలప్రచారము

—○—

ఆంధ్ర ప్రదేశ్ లోని వివిధ నియోజక వర్గాలయందు స్వతంత్రులు గావించుచున్న ఎన్నికల ప్రచారము చాల హీన స్థితికి దిగజారినట్లు మాకు అందిన వార్తలు తెలుపుచున్నవి. వ్యక్తిగత దూషణలు, ఆర్భాటాలు, బెదరింపులు మొదలైన నానా హంగామా యీ స్వతంత్రుల ప్రచారములో ప్రముఖముగా కన్పించుచున్నట్లు వార్తలు తెలుపుచున్నవి. ఇంతకు పూర్వము మేము స్వతంత్రులను గూర్చి వ్రాసినపుడు వీరి కొకనిర్ణీతమైన ఆశయముగాని, నిర్దిష్టమైన కార్యక్రమముగాని లేదని తెలిపియున్నాము. అందుచేత వీరు ఓటర్లకు చెప్పగలిగినది యేమియు లేదనుట లో ఆశ్చర్యములేదు. కావున ఆత్మస్తుతి, పరనిందలతో నిండిన వీరి ప్రచారము దుర్గంధ భూయిష్టమయియున్నది.

ఈ స్వతంత్రులలో రకరకాలైన వ్యక్తులు కనుపించుచున్నారు. చిత్ర విచిత్రమైన ధోరణులను వీరు ప్రదర్శించుచున్నారు. దేశాభిమానముగాని జాతి శ్రేయస్సుగాని వీరికి యెంత మాత్రమును అవసరము లేదని వీరి ధోరణులు నిరూపించుచున్నవి. కొందరు స్వతంత్రులు కమ్యూనిస్టులు బలపరచుచున్నవారు, మరికొందరు స్వతంత్రులు కాంగ్రెసులో టిక్కట్లు దొరుకనివారు. ఇంకొందరు స్వతంత్రులు యేదోవిధముగ శాసనసభలలోదూరుటకు స్థానిక పరిస్థితులను తమ స్వార్థమునకై వినియోగించుకొనుచున్న వ్యక్తులు.

ఈ విధమైన స్వతంత్రులు రేపు ఒకవేళ కొందరు గెలిచినప్పటికిని వీరందరు ఒకచోట కూర్చుండి యేకాశయ బద్ధులగుట అసంభవమైన విషయము. తుదకు యేదోయొక కనీసకార్యక్రమమునైనను వీరు నిశ్చయించుకొని దానికి కట్టుబడియుండగలుగుట కల్ల, అందుచేతనే స్వతంత్రుల కిచ్చు ఓటు కుష్కదండుగయని విజ్ఞులైన వారందరుపదేపదేఉద్ఘాటించుచున్నారు. ప్రజాస్వామిక సక్రమ నిర్వహణకు సునిశ్చితమైన ఆశయాలను, కార్యక్రమాలను గలిగిన సువ్యవస్థితమైన రాజకీయపక్షాలు మిక్కిలి అవసరము. ఇంగ్లండు, అమెరికా మొదలైన దేశాలలోని ప్రజాస్వామికములు యీ సత్యమును నిరూపించుచున్నవి. ఆదేశాలలో స్వతంత్రులకు స్థానములేదు. భారతదేశములో గూడ క్రమక్రమముగ స్వతంత్రులు అంతరించగలరు. నిజానికి స్వతంత్రుల ప్రవేశము, అస్తిత్వము రాజకీయపక్షాల అభివృద్ధికి హానికరమైనది. ఏయొక పార్టీలో యిముడలేని యీ స్వతంత్రులు ప్రజలకును, దేశానికిని చేయగలిగిన మేలు శూన్యము. క్రమశిక్షణను కట్టుబడలేని యీస్వతంత్రులు ప్రజాశ్రేయస్సుకు అవంతయును కృషిచేయజాలరనుసత్యము గడచిన రెండు సాధారణ యెన్నికలలో యేదో విధముగ శాసన సభలలో దూరిన కొందరు స్వతంత్రులు బాగుగా రుజువు చేసినారు.

కాంగ్రెసులో టిక్కెట్టుదొరుకనందున స్వతంత్రులుగా పోటీ చేయుచున్న అభ్యర్థులు తమ ఉపన్యాసాలలో రకరకాలైన ప్రచారములను చేయుచున్నట్లు వార్తలు తెలుపుచున్నవి. ఎన్నికలలో తాము విజయము పొందినచో తిరిగి కాంగ్రెసులో ప్రవేశించగలమనియు, అప్పుడు తమకేవో పదవులు దొరకగలవనియు చెప్పుచు ఆశలనుజూపి, బెదరింపులను పుష్కళముగా ఓటర్లమీద ప్రయోగించుచున్నట్లు తెలియుచున్నది. కాంగ్రెసునుండి బహిష్కృతులైన యీవ్యక్తులు అనుసరించుచున్న యీ విధానము మిక్కిలి హేయకరమైనది. ఈ ప్రచారమును గమనించియే కాబోలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘము ప్రధాన కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావుగారు ఒక పత్రికా ప్రకటన గావించుచు యీ ప్రచారమును గర్హించి యెన్నికలు ముగిసిన తరువాత ఆరు సంవత్సరాలవరకు కాంగ్రెసులో యీ వ్యక్తులను చేర్చుకొనుట జరుగదని స్పష్టీకరించియున్నారు. ఈ స్పష్టీకరణ సకాలములో జరిగినది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మరియు అఖిల భారత కాంగ్రెసు అధికార విధానాలకు అనుగుణముగ యీ స్పష్టీకరణ జరిగినది. కావున యీ స్వతంత్రులు గావించుచున్న యిటువంటి అసత్య ప్రచారాలను, కల్లిబొల్లి ఆశలను జూచి ఓటర్లు యెంత మాత్రమును మోసపోజాలరు.

స్వతంత్రుల ప్రచారాలు వారి దౌర్బల్యమునే సూచించుచున్నవి. ఎవరికివారే యమునా తీరే మాదిరిగనున్న యీ స్వతంత్రులలో యే యిద్దరికిని గూడ సమానమైనరాజకీయాశయాలు, కార్యక్రమాలు లేవనుసత్యము అందరికి తెలిసియేయున్నది. ఈకతోక లేనిమాటలుచెప్పుచు, అసత్యప్రచారాలతోను, అభూతకల్పనలతోను, వ్యక్తిగత దూషణలతోను నిండిన ప్రచారాలను కొనసాగించుచున్న యీస్వతంత్రుల సత్యస్వరూపమును తెలుసుకొనుట ప్రజలకు యేమాత్రమును కష్టసాధ్యము కాదు. తాడులేని బొంగరమువలె రాజకీయ రంగములో పరిభ్రమించుచున్న యీ స్వతంత్రులు రోజుకొక రూపమును దాల్చుటకు వెనుకాడువారు కాదు. బహురూపులైన యీ స్వతంత్రులు తమ పదవులకే ప్రాకులాడుదురుగాని ప్రజల మేలునుగూర్చి ఆలోచించువారు కాదని వీరి ప్రచారము వేనోళ్ళ జాటుచున్నది. ఇటువంటి స్వతంత్రుల విషయమై ప్రజలు సావధానముగా నుండవలసియుండును. ఈ స్వతంత్రులకు వారి స్వాతంత్ర్యంపై గోష్ఠి

శ్రీ సేన్ నాయకత్వం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16

వార్తా స్వాతంత్ర్యంపై యునైటెడ్ నేషన్లు న్యూఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న గోష్ఠిలో పాల్గొనే భారతీయ ప్రతినిధి వర్గానికి కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె. సేన్ నాయకత్వం వహిస్తారు. ఈగోష్ఠి ఫిబ్రవరి 20 వ తేదీన ప్రారంభమై మార్చి 5వతేదీ వరకు కొనసాగుతుంది.

ఈగోష్ఠిలో ఈక్రింది భారతీయ ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొంటారు.

రేడియో సమాచార శాఖమంత్రి డా॥ బి.వి.కేస్కర్, దేశీయ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి వైలెట్ అల్వా. న్యాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి.ఎన్. లోకుర్. రేడియో సమాచార మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ నవాబ్ సింగ్, రేడియో సమాచార మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ జె. సి. మాథుర్, న్యాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి, డాక్టర్ శ్రీ ఎస్ పి. సేన్ వర్మ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ప్రిన్సిపాల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు శ్రీ ఎమ్ ఎల్ ఖంద్వాజ్, ఫ్రీప్రెస్ జర్నల్ సంపాదకులు శ్రీ ఎ.బి. నాయర్, ఇండియన్ న్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్సు సంపాదకులు శ్రీ దుర్గా దాస్, "మళయాళమనోరమ" పత్రికాప్రధాన సంపాదకులు శ్రీ కె ఎమ్. చెరియన్, "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికా సంపాదకులు శ్రీ టి. నటరాజన్. ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్ నేషనల్ స్టడీస్ డైరెక్టరు డాక్టర్ వి. అప్పాదొరై, అమృతబజార్ పత్రిక ఢిల్లీ బ్యూరోకు చెందిన శ్రీ ఎ.ఎస్. దాస్.

ఈగోష్ఠిఇతరులతో పాటు ఆసియా, దూరప్రాచ్య దేశాలకు చెందిన ఆర్థిక సంఘం క్రిందికి వచ్చే దేశాల నుంచీ, ప్రాంతాలనుంచీ వచ్చే ప్రతినిధులుకూడా పాల్గొంటారు.

ఈ వివిధ దేశాల ప్రతినిధులు తమతమ అభిప్రాయాలనూ, అనుభవాలనూ పరస్పరం తెలియజేసుకోడానికి అవకాశం కల్పించడానికీ మానవ హక్కులకు సంబంధించిన విషయాలలో మరింత జాగ్రత్త వహించడానికి ఈగోష్ఠి ఉద్దేశించబడింది.

ఇండియావదలజాలని వ్యక్తి శ్రీ నెహ్రూ

కాశ్మీర్ సమస్యపట్ల ఆయన విధానం దూరదృష్టితో కూడినదని ఐసెన్‌హోవర్

న్యూయార్క్, ఫిబ్ర 16

అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఒక టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొంటూ భారతదేశానికి ప్రధాని శ్రీ నెహ్రూ వదలజాలని వ్యక్తి అన్నాడు.

రెండేళ్ళక్రితం తాను రిపైరవుతానని శ్రీ నెహ్రూ ఒక అభిప్రాయం వెల్లడించినప్పుడు తాను వెంటనే ఒక లేఖద్వారా తన అయిష్టాన్ని నిరసనను నెహ్రూకు తెలిపి ఉన్నానని ఐసెన్‌హోవర్ తెలిపాడు. నెహ్రూజవాబు వ్రాస్తూ తాను పర్వత ప్రాంతాలలో కొన్నాళ్లు విశ్రాంతికి పోతున్నానని తిరిగి ఐరువు ఎత్తుకోడానికి వస్తానని వ్రాశారట.

భారతదేశ పరిస్థితులు గమనించినప్పుడు స్వేచ్ఛాప్రపంచం శ్రీ నెహ్రూ భారత ప్రధానిగా ఉంటున్నందుకు ఎంతో హర్షిస్తూ అదొక అదృష్టంగా భావిస్తున్నదని ఐసెన్‌హోవర్ పేర్కొన్నాడు, శ్రీ నెహ్రూ చాలా క్లిష్టమయిన వ్యక్తి, ఎన్నో క్లిష్టసమస్యల్ని ఇబ్బందుల్ని ఆయన ఎదుర్కొంటున్నారని ఐక్ అన్నాడు,

నెహ్రూ ప్రపంచ కూటములలో చేరక తాటస్థ్యాన్ని వహించడాన్ని పేర్కొని ఐసెన్‌హోవర్ "ఆయన అంతకన్నా ఇంకేమిచేయగలడో తనకు తెలియడం లేదు" అన్నాడు.

కాశ్మీర్ సమస్యపట్ల శ్రీ నెహ్రూ చాలా దూరదృష్టితో తెలివిగా వ్యవహరిస్తున్నట్లు తాను జరిపిన చర్చల్లో తేలిందని ఐక్ తెలిపాడు.

నెహ్రూను గురించి ఐక్ ఒక రిమార్కు చేస్తూ నెహ్రూ ఎప్పుడూ తన అభిప్రాయమే సరైనదీ, ఇతరులు పొరబాటులో ఉన్నారనుకుంటాడు. అయితే ఆత్మ విశ్వాసంగల ప్రతి వ్యక్తీ అలాగే భావిస్తాడు" అన్నాడు.

కాంగ్రెసునాయకుల జీపు కందకంలో పడిన ప్రమాదం

గోవిందాపురం కమ్యూనిస్టుల ఘాతుకం

(స్వ. వి)

ఖమ్మం, ఫిబ్రవరి 16

ఖమ్మంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శీలం సిద్దారెడ్డి, మధిర మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అయితం వెంకటేశ్వర్లు మరికొందరు కార్యకర్తలు మధిర నియోజకవర్గం గోవిందాపురం గ్రామములో ఉపన్యసించి తిరిగి వస్తుండగా దారికడ్డంగా గోవిందాపురం గ్రామకమ్యూనిస్టు గుండాలు త్రవ్విన పెద్దకందకములో పడి ప్రమాదానికి గురిఅయినారు. కొద్ది మేరకువతో శ్రీ సిద్దారెడ్డి తదితరులు మృత్యుముఖంనుండి బయట పడ్డారు. జీపు కొద్దిగా దెబ్బతిన్నది.

గోవిందాపురం గ్రామం కమ్యూనిస్టుల కేంద్రం. ఆ గ్రామములోకాంగ్రెసు బహిరంగసభ పెట్టరాదనే మూర్ఖతతో ఈ దుర్మార్గానికి వారు తలపడినట్లు తెలుస్తున్నది. కందకము పైకి కనుపించకుండా చొప్పవేసి పైన ఇసుక వేసినట్లు తెలుస్తున్నది. డ్రయివరు అప్రమత్తతవల్ల జీపు కొంతభాగం ఒడ్డు మీదనే వున్నది.

సభా ప్రారంభానికి పూర్వం చుట్టుపక్కల గ్రామస్తులు తీసిన త్రవ్వకండమయిన ఉరేగింపును చెదరగొట్టడానికి ఈ దుండగులు గోడలుచాటుగా నాలుగువైపుల నుండి పెద్దపెద్ద రాళ్ళు రువ్వారు; ఆ కారణముగా గుంపులో శ్రీ ఎన్. నిత్యనారాయణ అను ఒక కాంగ్రెసు కార్యకర్త కంటిపైన బలమయిన గాయాలు తగిలి ఒళ్లంతా రక్తసిక్తమైంది. మండల కాంగ్రెసు అధ్యక్షులు మరియు కార్యకర్త శ్రీ గోపాలరావు ఇద్దరు కార్యకర్తలకు కాళ్ళకు, తలమీద బాగా దెబ్బలుతగిలి రక్తం కారింది. వీరు ఖమ్మం అనుపత్రిలో చేర్పబడ్డారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఈసంఘటనను పోలీసులకు తెలియజేశాడు.

.....

టాంగనీకా రాజ్యాంగం సవరణ

దారుస్సలాం, ఫిబ్ర 16

కామన్వెల్తు సభ్యత్వాన్ని నిలుపుకుంటూ వీలున్నంత త్వరలో రిపబ్లిక్‌గా రూపొందే నిమిత్తం టాంగనీకా రాజ్యాంగాన్ని సవరిస్తూ టాంగనీకా జాతీయసభ ఒక తీర్మానంచేసింది.

మీవ ప్రజలు తమ ఓట్లను వ్యర్థము చేయరని నిస్సందేహముగా విశ్వసించవచ్చును.

రాజాజీ - సంజీవరెడ్డి ముచ్చట్లు

బేగంపేట విమానాశ్రయంలో

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, అఖిల భారత స్వతంత్ర పార్టీ స్థాపకుడు శ్రీమాన్ రాజాజీలు యీ ఉదయం బేగంపేట విమానాశ్రయంలో కలిశారు. ఇరువురూ పదినిమిషాలపాటు ముచ్చటించుకున్నారు. మద్రాసు నుండి ప్రత్యేక విమానంలో ఒరిస్సాలోని హీరాకుడ్‌కు వెళ్తూ రాజాజీ బేగంపేటలో ఆగిన సమయంలోనే విశాఖపట్నం వెళ్ళేందుకై శ్రీసంజీవ రెడ్డికూడా విమానాశ్రయంలో వేచి ఉన్నారు. రాజాజీని విమానంవరకు వెళ్ళి శ్రీ సంజీవరెడ్డి వీడ్కోలిచ్చారు, తర్వాత వచ్చిన విమానంలో విశాఖపట్నం వెళ్ళారు.

శ్రీ సంజీవరెడ్డి గొంతు బొంగురుపోయి ఉంది. శ్రీమాన్ రాజాజీ సంజీవరెడ్డి కుశలాన్ని కనుక్కొని వాకబన్నాఎక్కువగా ఉపన్యాసాలిస్తున్నావా అని అడిగారు. అడిగి కన్నకన్ను వేడినాఫీ ఇప్పించారు. శ్రీసంజీవరెడ్డి ఆ కాఫీ స్వీకరించారు. చాలా కాలం విమ్మట తాను రాజాజీని కలిసినట్లాయన విలేఖరులతో అన్నారు.

శ్రీమాన్ రాజాజీ విలేఖరులతో ముచ్చటిస్తూ వాళ్ళుగెలుస్తారు వీళ్ళుగెలుస్తారని పత్రికల్లో ఊహాగానాలు ప్రచురించవద్దని కోరారు.

మిర్యాలగూడెంలో కమ్యూనిస్టుల దురంతాలు

మిర్యాలగూడెం, ఫిబ్ర 16

రాత్రిపూట ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలు "కాంగ్రెస్ కే మనఓటు" "కాదెద్దుల గుర్తుకే మనముద్ర" అని నినాదాలు వ్రాస్తూవుండగా సుమారు 10, 12 మంది కమ్యూనిస్టులు లాటీలతో వీరిపైబడినారు. ఆత్మరక్షణ కోసము ఆ కార్యకర్తలు అక్కడినుంచి కాంగ్రెసు ఆఫీసుకు పరుగెత్తారు. అక్కడినుండిమరికొందరితో వారుతిరిగి రాగా చూసి కమ్యూనిస్టులు కాలికి బుద్ధిచెప్పినారు. ఈకమ్యూనిస్టులు11వ తారీఖురాత్రి వేంపాడు గ్రామములో సుమారు 2వేల రూపాయలవిలువ చేసే కొర్రవామును తగులబెట్టినారు. బృందావనపురములో రెండు మూడు ఎడ్లకొట్టములు తగులబెట్టినారు. వీరి దురాగతాలకు ప్రజలలో తిరిగి సంక్షోభం పెరుగుచున్నది. ఈ అన్యాయాలకు వ్యతిరేకముగా మిర్యాలగూడెంలో కాంగ్రెసుఅభ్యర్థిని గెలిపించుటకు ప్రజలంతా సమ్మతిని తెలియచేస్తూ, కృషి చేస్తున్నారు.

...—

నాగార్జునసాగర్‌వద్ద క్యాంపు జైలు నిర్మాణం

హైద్రాబాదు, ఫిబ్ర 16

ఖైదీల ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువల త్రవ్వకంపని కొనసాగించుటకై నాగార్జున సాగర్ వద్ద కనీస రక్షణతోకూడివున్న ఒకక్యాంపు జైలును జైలుశాఖ నిర్మించ సంకల్పించింది.

——

బందరు మునిసిపల్ కమీషనర్‌కు వీడ్కోలు

బందరు, ఫిబ్రవరి 16

బందరు మునిసిపల్ కమీషనర్ జనాల్ యస్. యమ్ మూర్తుగారు నెల్లూరు స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమీషనర్‌గా ప్రమోషన్‌మీద ట్రాన్స్‌ఫర్ చేయబడిరి.

వీరి గౌరవార్థము మునిసిపల్ సిబ్బందివారు మునిసిపల్ ఆఫీసు ఆవరణలో 13వ తేది సాయంత్రము అల్పాహారవిందు ఏర్పాటు చేసిరి. మునిసిపల్ మేనేజర్ శ్రీ మండల నిత్యనారాయణ వీడ్కోలు చెప్పారు. మునిసిపల్ చెయిర్మెన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను జరిగిన సభలో మునిసిపల్ సివిల్ ఇంజనీరు పలువురు మునిసిపల్ కౌన్సిలర్లు ఉపన్యసించారు.

—...

బోంబే రాకకు అమెరికా ప్రాతికూల్యం

వాషింగ్టన్, ఫిబ్ర 16

కటాంగా నాయకుడు మోసే షోంబే ప్రస్తుతం అమెరికా పర్యటనకు వస్తే కాంగో ఐకమత్యకృషి భంగపడుతుందని అమెరికా స్టేట్ శాఖ తెలుపుతున్నది.

న్యూయార్క్‌లో మార్చి 7 న జరిగే ఒక బ్యాలీలో ప్రసంగించడానికి షోంబే విసా కోరగా ఈ అభిప్రాయం వెల్లడించబడింది.

కొండతెగలకై ప్రత్యేక సంక్షేమశాఖ

ముఖ్యమంత్రికి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యచే నివేదిక సమర్పణ

కర్నూలు, ఫిబ్ర 16

రాష్ట్ర కొండజాతుల పరిశీలక సంఘ అధ్యక్షులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య తన సంఘ సిఫార్సుల నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు నిన్న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సభలో అందచేస్తూ కొండజాతుల వ్యవహారాలను పరిశీలించుటకై ఒక ప్రత్యేక సంక్షేమ శాఖను యేర్పాటు చేయవలసిందని విజ్ఞప్తి చేశారు. కొండజాతుల వారి అభివృద్ధికి దోహదంచేసే గ్రాంటులు మొదలైనవి విరివిగా మంజూరీ చేయవలసిందని ముఖ్యమంత్రిని ఆయన అభ్యర్థించారు.

కొండజాతులు నివసించే ప్రాంతాలను కలుపు పక్కారోడ్డు, నీటి వసతులు, విద్యా సౌకర్యాలు వెంటనే యేర్పాటు చేయటమవసరమున్నదన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. కొండజాతుల పరిశీలక సంఘం అందచేసిన నివేదికలో చేసిన సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వము పరిశీలించగలదని ఆయన అన్నారు.

ఈ పరిశీలక సంఘం, కొండజాతుల వారి ఆర్థిక చారిత్రాత్మక పరిస్థితులను పేర్కొంటూ వారెదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ తన సిఫార్సులతో 6 వందలు పుటలుగల పైపు చేసిన నివేదికను తయారు చేసింది.

—...

కమ్యూనిస్టుల దౌర్జన్యానికి కేరళ కాంగ్రెసువాది బలి

క్విలన్ సమీప గ్రామంలో సంఘటన

కిల్వన్, ఫిబ్రవరి 16

ఇక్కడికి 40 మైళ్లదూరానగల ఒక గ్రామానికి చెందిన సహదేవన్ అను కాంగ్రెసు సానుభూతిపరుడు కమ్యూనిస్టు ఊరేగింపు నుండి జరిగిన దాడి సందర్భంగా గాయపడి నిన్న ఆసుపత్రిలో మరణించాడు.

కమ్యూనిస్టు ఊరేగింపు నడుస్తున్న దారిలో ఒక ప్రయివేటు ఆవరణలో నల్లజండా, కమ్యూనిస్టు వ్యతిరేక బానర్‌లు కట్టబడి ఉన్నాయి. వాటిని తొలగించడానికి కమ్యూనిస్టులలోనికి జొరబడ్డారు. చనిపోయిన సహదేవన్ వారికి అడ్డుపోగా తీవ్రంగా గాయపరిచారు ఆసుపత్రిలో అతడు చనిపోయాడు.

—...

గుర్తింపు లేని సంస్థలు ఇచ్చే డిగ్రీలు, డిప్లొమాలు

ప్రభుత్వం యే విషయంలోనూ పరిగణించదని ప్రజలకు హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

భారతదేశంలో పలుప్రాంతాలలో ప్రభుత్వము గుర్తించని సంస్థలు నానాటికి పెరుగుతున్న విషయము అవి అనేక విషయాలలో డిగ్రీలు, డిప్లొమాలు ఇస్తున్న సందర్భాలూ భారతప్రభుత్వ దృష్టికి వచ్చాయనీ, ఈ డిగ్రీలనూ, డిప్లొమాలనూ ఎట్టి ప్రయోజనముకొరకు కూడా భారత ప్రభుత్వము గుర్తించలేదనీ, కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నిన్నఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఈ సంస్థల విషయమై ప్రజలకు హెచ్చరికచేస్తూ 1956 మార్చి నెలలో ఒక పత్రికా ప్రకటన జారీ అయింది.

భారతదేశములో గుర్తించబడని అనేక విద్యాసంస్థలు సంఘాల రిజిస్ట్రేషన్ చట్టము 1860 సంవత్సరపు 21వ చట్టము క్రింద రిజిస్టరు అయ్యాయి. అలా రిజిస్టరు చేయించుకొని విద్యా, వృత్తి సంబంధమైన డిగ్రీలు, డిప్లొమాలు ఇవ్వడానికి అధికారముగల సంస్థలుగా, భారత ప్రభుత్వము గుర్తించడములేదనే విషయం ప్రజలకు తెలియపరచబడుతున్నది. ఉన్నత విద్యాకేంద్ర మండలి అనే పేరుతో (1860 సంవత్సరపు 21 వ చట్టము) సంఘాల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద ఢిల్లీలో రిజిస్టరయింది. దీని శాఖలు బీహారు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలోనూ ఆగ్రా, ఏలూరు, కాన్పూర్, ఇండోరు, జయపూరులలోనూ పని చేస్తున్నాయి. అయితే ఇది ప్రభుత్వము గుర్తించిన సంస్థ కాదు. ఈ సంస్థ ఇచ్చే డిగ్రీలు, డిప్లొమాలను ప్రభుత్వము గుర్తించడము లేదు. అదే విధముగా బ్రిటిష్ ఇంజనీరింగు, టెక్నాలజీ సంస్థ, బ్రిటిషు కామర్సు, ఎకౌంటెన్సీ సంస్థను (ఈ రెండూ బొంబాయికి చెందినవి) ప్రభుత్వము ఏ ప్రయోజనము కొరకు కూడా గుర్తించడము లేదు ప్రభుత్వము గుర్తించని ఈ సంస్థలు ఇచ్చే డిగ్రీలు, డిప్లొమాలను, సర్టిఫికేట్లను ఏ ప్రయోజనము నిమిత్తము కూడా భారత ప్రభుత్వము గుర్తించడము లేదని ప్రజలకు సుస్పష్టము చేయబడుతున్నది.

లక్షలు గడించే స్వేచ్ఛ కావాలట

ఆర్థిక సమానత్వాన్ని నిరోధించజూసే స్వతంత్రపార్టీని ఓడించండని శ్రీ సంజీవరెడ్డి

(స్వ. విలేఖరి)

నర్సాపల్లి, ఫిబ్రవరి 16

"కోటీశ్వరుల బలముతప్ప, ప్రజానీకం ఆదరాభిమానాలులేని స్వతంత్ర పార్టీ ఎంతోకాలము దేశములో నిలవలేదు. పైగా ఇదిఅసలు వారి ఆదరాభిమానాలను పొందుతుందనే విశ్వాసం నాకులేదు. వీరికి స్వేచ్ఛ కావాలట కోట్లు పెట్టుబడి పెట్టి, తాము లక్షలు గడిస్తూ, వేలాది ప్రజలను కార్మికులుగామార్చుటానికి వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కావాలట! కాని ఆర్థిక అసమానత్వాన్ని పోగొట్టాలని కృషి చేస్తున్న ఈ సమయములో, ఈలాంటి స్వేచ్ఛా విలాసాలకు తావివ్వటము దేశ భవిష్యత్తుకే నష్టదాయకము" అని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న సత్తెనపల్లిలో రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వేంకటరాజు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ వి వేంకటేశ్వర్లు పంచాయతీ బోర్డ

ప్రకటన

యిందుమూలమున సమస్తజనులకు తెలియ వరుచుట యేమనగా శ్రీ గౌని బాబయ్యగారి భార్య శ్రీమతి గౌరమ్మ చందరాయుని గుట్ట నివాసుల గారినుండి మహబూబ్‌గంజ్‌లోని ఇంటి నెంబరు 15-9-892 నుండి 85 గల యిల్లును నా క్లయింటు కొనదలచి అడ్వాన్సు యిచ్చియున్నాడు. కాబట్టి యిట్టి ఇంటిపై యెవరికైన యెట్టి ఆటంకములు వున్నయెడల యీ ప్రకటన తేదినుండి వారము రోజులలో యీ దిగువ అడ్రసుకు వచ్చి తెలియచేయగలరు. గడువుదాటిన తర్వాత నా క్లయింటు బాధ్యుడు కాడని యిందుమూలముగ తెలియపఱచుచున్నాను.

ఇట్లు
ఖాజీమునీరొద్దీన్
అడ్వొకేట్ వారిబాలి హైద్రాబాద్

రాజ్‌కమల్స్-టెక్నికలర్

శ్రీ

రాజకమల్ చిత్ర

దర్శకత్వం: వి. శాంతారాం.
ఆస్కార్ వర్కు అవార్డుకు ఎన్నుకోబడిన తొలి మరియు ఏకైక చిత్రం
విజయవంతమైన 6 వ వారం!
బసంత్ టాకీస్
హైద్రాబాద్.
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
కాయ్‌టాకీసు- బొల్లారం.
ఏడవ వారం!
సైదియా చంద్రకాంత్
బార్షీగాబాద్. రాయ్‌చూర్

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాదు, ఫిబ్రవరి 15
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్తి బియ్యం	58-50 55-50
గుజ్జలు	57-00 58-00
నెం. 19 నెంబర్లు	54-00 58-00
దొడ్డు బియ్యం	52-00 54-00
గర్కులు	53-00 55-00

4వ సంయుక్త వారం
పద్మిని పిక్చర్స్ వారి:
గాలిమేడలు

శ్రీ॥ ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, రమణారెడ్డి, బాలసరస్వతి, నాగయ్య, రాజనాల, రమాదేవి, జయంతి. ఎమ్ వి రాజమ్మ.
నిర్మాత దర్శకుడు: బి. ఆర్. పంతులు
సంగీతం: టి. జి. లింగప్ప
ప్రభాత్- హైద్రాబాద్.
అలంకార్- సికింద్రాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30
రామా మోహన్
వరంగల్ నిజామాబాద్
—విజయ రిలీజ్.

16వ సంయుక్త వారం!
అన్నపూర్ణా వారి:
ఇద్దరు మిత్రులు

దీపక్ మహల్ రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
శ్రీనివాస్- వరంగల్. —నవయుగ రిలీజ్.

మహాత్మాగాంధీజీ నడిపిన సమరగాథ!
జగ్గయ్య సమర్పించు జాగృతి చిత్ర
పదండి ముందుకు

దర్శకత్వం: వి. మధుసూదన్ రావు.
నటీనటులు:- జమున, జగ్గయ్య, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, కాంతారావు, మాస్టర్ రమేష్, గెస్టు ఆర్టిస్టులు:- ఎన్. వి. రంగారావు, నాగయ్య, సి. ఎస్. ఆర్, రాజసులోచన.

సంయుక్త 8వ వారము!
సాగర్ ★ చిత్రా
హైద్రాబాద్ సికింద్రాబాద్
శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు:
సా॥ 2-30, రాత్రి 6-00, 9-30 గం.
మరియు జైహింద్ టాకీస్- సూర్యాపేట లో కూడ నడుచుచున్నది.
—వాడి రిలీజ్.

లేఖాపత్రిక

చార్మినార్ సిగరెట్ కంపెనీ కార్మిక విద్యాకేంద్రం దుస్థితి

ఆర్యా!

చార్మినార్ సిగరెట్ కంపెనీ కార్మిక విద్యాకేంద్రంలో కార్మికుల పిల్లలు విద్య నభ్యసించుటకు అసౌకర్యము కలుగుచున్నవి. ఆభవనము నూతనముగా నిర్మించి 4. 5 సంవత్సరములు అయినది, కాని ఆభవనములో విద్యార్థులకు చదువుచెప్పక ఉపాధ్యాయులు పిల్లల్ని భవనము వెలుపల చెట్లక్రింద కూర్చుండబెట్టి ఏదో ఒకటి పుస్తకములోని పాఠము వ్రాయించి, ఉపాధ్యాయులు, హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయినులు ఆభవనములో ప్రతిరోజు మీటింగ్, లేక సినిమాల కథలు చెప్పుకుంటూ వుంటే, చదువుకునే పిల్లలు వాండ్ల యిష్టమువచ్చినట్లు ఆటలోపడివుంటారు. విద్యార్థి, విద్యార్థినుల యొక్క పుస్తకముల సంచులు, టిఫిన్ క్యారియర్‌లు దొంగిలించబడుచున్నవి. పాఠశాల భవనమువద్ద ఎప్పుడూ కూడ చౌకీదారు కనుపడడు. పాఠశాలలోకి ఇతరులు వచ్చి ఆభవనముచుట్టూ తిరుగుతూ వుంటే వారిని అడ్డగించుటకు జరుగదు. కావున అధ్వాన్న పరిస్థితిలోవున్న యీ విద్యా కేంద్రమునకు విద్యాశాఖాధికార్లు విద్యార్థులకు తగు సౌకర్యములు కల్పించగలరని కోరనైనది.

విద్యానగర్ 16-2-62 | ఇట్లు సత్యనారాయణ

శ్రీమతి విజయలక్ష్మి సింహళ పర్యటన వాయిదా

కొలంబో. ఫిబ్రవరి 16

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తన సింహళ పర్యటనను వాయిదావేసుకున్నట్లు ఇక్కడ ఒక అధికార ప్రకటన వెల్వడింది. సింహళయూనివర్సిటీ మహిళల ఫెడరేషన్ ఆహ్వానంపై ఆమె నేటి సాయంత్రంనుండి వారం దినాలు సింహళంలో పర్యటించాల్సి ఉంది.

పోర్బందరులో స్వల్పభూకంపం

పోర్బందర్, ఫిబ్రవరి 16

నేటి తెల్లవారుజామున పాల్గు గంటల తర్వాత పెద్దశబ్దముతో 3 న్నర సెకండ్ల పాటు భూమి కంపించింది. ప్రజలు నిద్రమండి లేచి భయముతో వీధుల్లోకి పరిగెత్తారు నష్టం ఎక్కడా సంభవించలేదు.

వానకరాంలు	57-00 60-0
బంగారు తీగెలు	78-00 75-00
గొట్టెబియ్యం	47-00 50-00
24 నెంబర్లు	68-00 75-00
ఎస్. కె. కె. బియ్యం	62-00 74- 0
కొత్తసాంబర్లు	62-00 70-00
పాతసాంబర్లు	74-00 68 00
కుసుమ బియ్యం	55-00 64-00
పచ్చజొన్నలు	85-00 87-00
చట్టి జొన్నలు	89-00 42-50
తెల్లజొన్నలు	44 00 47-00
పసుపు	120-00 129-00
కందులు పెద్దవి	41-00 44-00
కందులు చిన్నవి	86 00 88-00
మినుములు	64-00 68-5.
సెనగలు	50-00 53-00
పెసలు	4'-00 50-00
ఉలవలు	28-00 32-00
తెల్లం	27-00 35-00
మిరపకాయలు	80-0. 120-00
చింతపండు	55-00 101-00
పుల్లిగడ్డ	8-00 18-00
దొల్లిగడ్డ	50-00 62-00
తెల్లనువ్వులు	108-00 117-00
ఆముదాలు	65-00 67-00
ధనియాలు	58-00 68-00
జీలకర్రలు	48-00 52-00
యిలాతిపప్పు పెద్దది	101-00 104-00
యిలాతిపప్పు సం॥ 18	77-00 8 -00
బన్సి గోధుమలు	65 00 71-00
కర్‌బతి గోధుమలు	60-00 65-00
పత్తిగింజలు	85 00 87 00
కందిపప్పు పెద్దది	60-00 62-00
కందిపప్పు చిన్నది.	58.0) 54.00
సెనగపప్పు	57-00 65-00
మినుపపప్పు	83-00 90-00
పెసరపప్పు	70-00 72-00
పల్లుకూనె 10 కిలో	19-12 19-25
కల్నివింది	28-00 28-25
అనుములు	37-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టనవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చు.

.....

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య
ఫోన్ నెం. 4890.
హైద్రాబాదు, ఫిబ్రవరి 15

బంగారం 10 గ్రాం	121-50
ఆర్నోల్ చీర ,,	121-75
నవరసు	97-00
వెండి (1కిలోగ్రాం)	216 00
వెండి చిల్లర	2-16

ప్రపంచంలో చైనాను ఏకాకిని చేశాం

భారత విదేశాంగ విధానం విఫలమైందనే వాదికి శ్రీ మీనన్ జవాబు

పాటియాలా, ఫిబ్రవరి 16

భారతప్రభుత్వ విదేశాంగ విధానము విఫలమయిందని విమర్శించే ప్రతిపక్షాల్ని నిన్న యిక్కడొక బహిరంగ సభలో కేంద్ర రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నిరసించారు. చైనా-ఇండియాల మధ్య వచ్చిన సరిహద్దు వివాదం మూలముగా చైనా ఈనాడు ప్రపంచంలో ఏకాకి అయిందనీ చైనా చర్యను సమర్థించిన ఒక్కకమ్యూనిస్టు దేశం కూడా లేదని శ్రీ మీనన్ వివరించారు.

చైనామీద సైనికచర్య తీసుకోరాదాని విమర్శించేవారిని పేర్కొని శ్రీ మీనన్ తగుకట్టుదిట్టాలు నిర్దుష్టమయిన ప్రయత్నాలూ లేనిదే అలా యుద్ధచర్యలవంటి ప్రమాదకర చర్యలకుపూనుకోడంగాని పూనుకోమనడంగాని విజ్ఞతకాదన్నారు ఎప్పుడు ఎట్టి భర్యతీసుకోవాలో నిర్ణయించవలసిన బాధ్యత పరిశుద్ధాత్మునిదనీ ఎంతబలవంతమయిన దేశం దురాక్రమణ జరిపినప్పటికీ సహించేదిలేదని శాంతియుత ప్రయత్నాలు ఫలించకపోతే యితర మార్గాలవలంబించబడవని ఎక్కడా చెప్పలేదని శ్రీ మీనన్ అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రస్తావించి కూడా శ్రీ మీనన్ అంతర్జాతీయ సమస్యలేవయి వా శాంతియుత పద్ధతుల కి దారితీయడమే మంచిదని అన్నారు.

దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడేవి తుపాకులు, విమానాలు కాదు. ప్రజల ఐకమత్యమే స్వాతంత్ర్యానికి రక్షణని ఆయన పేర్కొనారు. ప్రజలు అభ్యుదయానికి ఉద్దేశించిన పథకాల్ని అమలుపరచాలని కోరారు.

పాకిస్తాన్‌వారు ఎత్తుకపోయినభారతసైనికులు

తిరుగ అప్పగించబడినారట

శ్రీనగర్, ఫిబ్రవరి 16

తూర్పు పాకిస్తాన్ రక్షణ దళాలు జనవరి 25వ తేదీన బలవంతాన ఎత్తుకపోయినభారతసహరిహద్దుగస్తీదళ సైనికులిద్దరిని దవాకీవద్దగల అస్సాం సరిహద్దు రక్షణాధికారులకు నిన్న అప్పగించారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. జనవరి 7వ తేదీన గారోకొండలలో తూర్పు పాకిస్తానీలు భారతదేశము వైపు చొచ్చుకపోయి హఠాత్తుగా పైబడి వీరిని తీసుకవచ్చినట్లు అస్సాం సరిహద్దు రక్షణదళాధిపతులు భావిస్తున్నారు.

.....

మిగులు సరుకు అమ్మకంవల్ల రు. 12 కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

కేంద్ర నిర్మాణ, గృహనిర్మాణ సరఫరా మంత్రిత్వశాఖకు చెందిన సరఫరా డిస్పోజల్సుశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయం అమ్మిన మిగులు సరుకులద్వారా రు. 12 77 కోట్లు ఆదాయం వచ్చింది.

చెండర్లు పిలవడంద్వారానూ, వేలం వేయడంద్వారానూ, యీసరుకులను ఆకార్యాలయంవిక్రయించింది వేలంద్వారా వచ్చిన ఆదాయము మిగులు సరుకుల అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం సొమ్ములో 66 శాతం.

ద్వితీయ ప్రణాళిక కాలములో అదనపు మిగులు సరుకుల నికర విలువ రు. 82.40 కోట్లు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల పరీక్షలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసెసులో లోయర్, అప్పర్ డివిజన్ గుమాస్తాల నియామకానికి సంబంధించిన పోటీ పరీక్షలు ఆయా కేంద్రాలలో మార్చి 5,6 వ తేదీలలో జరుగుతాయని తమ ప్రకటన నెం. 29-1961-62 కు తోడుగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటిస్తున్నది. హాల్ టిక్కెట్లు తగినంత సమయం ముందుగానే పంపిస్తున్నారు. 1 3 1932 వాటికి హాల్ టిక్కెట్లురాని అభ్యర్థులు ఆవిషయాన్ని కమిషన్‌కు తెలపాలి.

.....

ఉద్యోగులలో జరుగుతున్న జాతీయ వ్యవసాయ ప్రదర్శనంలోని ఆంధ్రప్రదేశ్ మంటపాన్ని ప్రతిరోజూ అనేకమంది ప్రజలు సందర్శిస్తున్నారు. ఫిబ్రవరి 10 వ తేదీన ఈమంటపాన్ని 12,660 మంది చూచారు.

ప్రకమళ్ళీ తణ వ్యవహారాల ట్రిబ్యునల్ కార్యాలయము మార్చి 16 వ తేదీ లగాయతు జూన్ 7 వ తేదీ (రెండు రోజులు కలుపుకొని) వరకు ఉదయము 8 గం. ల నుంచి మధ్యాహ్నం 1-30 గం వరకు పని చేస్తుంది.

వల్లాల, చెరుకుపల్లి గ్రామాలలో కాంగ్రెసు వారిపై దాడులు

కమ్యూనిస్టు దౌర్జన్యాలకు పలువురికి ప్రమాదస్థితి

(మా విలేఖరి)

నకిరేకల్లు, ఫిబ్రవరి 16

వల్లాల గ్రామములో కాంగ్రెసు కార్యకర్తలు కాంగ్రెసు కార్యాలయము నుండి తమ తమ ఇండ్లకు రాత్రిపూట తిరిగివచ్చుచుండగా కొంత మంది కమ్యూనిస్టులు మూలల్లో దాగి కర్రలతో కాంగ్రెసు కార్యకర్తలగు శ్రీ భద్రయ్యశర్మ వెంకట్ రాములను విపరీతముగా కొట్టిరి. తెల్లవారి చుట్టుప్రక్కల గ్రామాదులనుండి కమ్యూనిస్టు కార్యకర్తలను పిలిపించి కాంగ్రెసువారి ఇండ్లమీద దాడిచేశారు గ్రామప్రజలను సాయంత్రమువరకు ఎటూ కదలకుండా నిర్బంధించారు.

చెర్కుపల్లి; తుంగతుర్తి మండి 100 మంది కమ్యూనిస్టులు 12 వ తేదీ సాయంత్రం ఇనుపాముల గ్రామము చేరుకొని అచ్చట కాంగ్రెసు కార్యకర్తలు ప్రచార కృషిలో నిమగ్నమై ఉండగా వెళ్ళి దౌర్జన్యాలు జరిపారు. శ్రీ నాగిరెడ్డి అనే కార్యకర్త తలపై బలమైన గాయము తగిలినందున సూర్యాపేట ఆసుపత్రిలో చేర్చబడ్డాడు. వీరి స్థితి గ్రామానముగా ఉన్నది మరో నలుగురుకూడా గాయపడ్డారు.

.....

పడ్డెర కొత్తపల్లిలో 20 మంది అరెస్టు

15 గురు స్వతంత్ర అభ్యర్థి మనుషులు, 5 గురు కాంగ్రెసువారు

వరంగల్, ఫిబ్రవరి 16

పడ్డెర కొత్తపల్లి గ్రామములో ఫిబ్రవరి 15 న జరిగిన ఎన్నికల కొట్లాట సందర్భంగా పోలీసువారు 5 గురు కాంగ్రెసు సానుభూతిపరుల్ని, 15గురు స్వతంత్ర అభ్యర్థి బాపతువారిని అరెస్టుచేశారు.

స్వతంత్ర అభ్యర్థి వ్యక్తులు కమ్యూనిస్టుల మద్దతుతో కాంగ్రెసు ఊరేగింపుపైన రాళ్ళురువ్వారు-కాంగ్రెసు అభ్యర్థి ఉన్న జీపును రాళ్ళు రువ్వి పాడుచేశారు; అరుగురు గాయపడ్డారు-కాంగ్రెసువారు కూడా ప్రతీకారచర్యగా స్వతంత్ర అభ్యర్థి జీపును పాడుచేసి నల్గురిని కొట్టారు-

పోలీసులు గస్తీ తిరుగుతున్నారు-పరిస్థితి అదుపులోనే ఉంది.

.....

క్యూబా వ్యవహారాలలో అమెరికా జోక్యం

రుమేనియా తీర్మానానికి సమితి రాజకీయ సంఘ నిరాకరణ

న్యూయార్క్, ఫిబ్ర 16

క్యూబా అంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం తీసుకోడాన్ని నిరోధించాలని కోరుతూ రుమేనియా తెకోస్లావేకియాలు ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం నిరాకరించింది.

ఆలేరు పంచాయతి సమితివారి విజ్ఞాన యాత్ర

నల్లగొండ, ఫిబ్రవరి 16

ఈ నెల 7, 8, 9 తేదీలలో ఆలేరు పంచాయతీ సమితి నిర్వహించిన విజ్ఞాన యాత్రలో 88 మంది సభ్యులు పాల్గొన్నారు. వీరు హైదరాబాదు లోని రైరీఫారం, ఖవ్వాయ్ కాలేజ్, గ్రామ సేవికల శిక్షణా కేంద్రం, రాజేంద్రనగర్, హిమాయత్‌సాగర్, గండిపేట, పబ్లిక్ గార్డెన్స్, ఆలిండియా రేడియో స్టేషన్, అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం మరియు హాగార్జునసాగర్ డాంను సందర్శించారు. శ్రీ పి. వెన్నకృష్ణారెడ్డి ఎస్. ఇ. ఓ. ముఖ్య సేవిక శ్రీమతి శారదాదేవి, శ్రీ సయ్యద్ యాసిన్ వి యల్. డబ్ల్యు. ఈ విజ్ఞాన యాత్రను నిర్వహించారు. పంచాయతీ సమితి సభ్యురాలు శ్రీమతి కళ్ళుంతల దేవి ఈ యాత్రలో పాల్గొన్నది.

డాక్టర్ ఎం. గౌసుద్దీన్ అలీ (42) కాన్సర్ వ్యాధివల్ల 15 వ తేదీ సాయంత్రం మరణించారు. వీరు బాలాయంగూడాలోని ఎలెక్ట్రిక్ మెడికల్ ఎండ్ పబ్లిక్ క్లినిక్యా. గుర్తు పిల్లలున్నారు.

హార్మోనుల వాడకంతో మరుగుజ్జుతనం నివారణ

ఫ్రాంక్‌ఫర్ట్ ఔషధశాలవారు కనుగొన్న అద్భుత చికిత్స

ఫ్రాంక్‌ఫర్ట్-ఆన్-మెయిన్, ఫిబ్ర 16

కొన్ని ప్రత్యేకమైన హార్మోనుల వాడకంద్వారా మరుగుజ్జు వారిని కొంచెం పొడుగు ఎదిగేటట్టు చేయవచ్చునని పశ్చిమ జర్మనీ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఆదిలో యిది ఘన విజయంగా అనిపించకపోయినా, ముందు ముందు జరిగే ప్రయోగాలవల్ల గొప్ప ఫలితాలు సాధించే సూచనలు కన్పిస్తున్నాయి.

మగవారిలో 59 అంగుళాలకంటె తక్కువ ఎత్తుఉన్నవారినీ, ఆడవారిలో 54 అంగుళాలకంటె తక్కువ ఎత్తు ఉన్నవారినీ పొడుగు ఎదిగేటట్టు చేయడానికి నాలుగు దశాబ్దాలుగా పరిశోధనలు సాగిస్తున్నారు. మరుగుజ్జుతనం తప్ప అవయవాలలో యితర లోపం ఏదీ లేని పక్షంలో, మామూలు తెలివితేటలు లోపించని పక్షంలో వారసత్వ రీత్యా సంక్రమించిన మరుగుజ్జుతనాన్ని నివారించడం భవిష్యత్తులో తప్పక సాధ్యం కావచ్చు. పశ్చిమ జర్మనీ రిపబ్లిక్ లోని ఫ్రాంక్‌ఫర్ట్ విశ్వవిద్యాలయంలో ఔషధ విభాగంలో జరిగిన పరిశోధనల ఫలితంగా యీనూతన విధానం కనుగొనబడింది. పశ్చిమ జర్మనీలోనే గాక ఇతరత్రాకూడా వైద్య నిపుణులనేకుల దృష్టిని ఇది ఎక్కువగా ఆకర్షించింది.

1920-30 సంవత్సరాల మధ్య పిట్యుటరీ (గంధి (హైపోఫైసిస్) లోని ముందు భాగపు గోళంలో పెరుగుదలకు అవశ్యకమైన పదార్థము ఉత్పత్తి అవుతున్నట్లు వైద్య శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. ఆ విజ్ఞానాన్ని ఆధారంగా చేసుకొని ఇంకా ప్రయోగాలు చేసి ప్రస్తుత పద్ధతి సాధించారు. పెద్ద జంతువుల శరీరాలనుంచి యీ "పెరుగుదల హార్మోను" తీసి తిన్న జంతువుల దేహాలలోకి ఎక్కించడము మొదలుపెట్టారు. దానివలన వాటిలో పెరుగుదల కనిపించింది. ఉదాహరణకు పశువులనుంచి, పందుల నుంచి తీసిన హార్మోనును ఎలుకలకు ఇంజక్షన్ యివ్వగా అవి సుమారు ఒక అంగుళం పెరిగినవి. కాని ఇందుకు విరుద్ధంగా చిన్న జంతువుల హార్మోను పెద్ద జంతువుల దేహాలలోకి ఎక్కించినపుడుఎట్టి పెరుగుదలా కన్పించలేదు. తరువాత యీ ప్రక్రియ మనుష్యులకు కూడా వర్తింపజేశారు. మనుష్య దేహముతో విశేష సాదృశ్యం గల కొన్ని జాతుల కోతుల హార్మోనును సంపాదించి వాటిని మరుగుజ్జు జాతి దేహాలలోకి ఎక్కించి ప్రయోగాలు చేశారు. అంతే యీ ప్రయోగాలవల్ల నిస్సందేహమైన ఫలితాలు ఇంకవరకు సిద్ధించలేదు.

పై ప్రయోగాలతో సంబంధం లేకుండా మనుష్యుని పిట్యుటరీ గ్రంథి నుంచి తీసిన హార్మోనుతోనే మరి కొన్ని ప్రయోగాలు చేశారు. మృత జీవుల దేహాలనుంచి ఈ హార్మోను సంపాదించవచ్చును. కొద్ది కొద్ది మోతాదులలో ఇద్దరు వ్యక్తులకు రక్త నాళాలద్వారా ముందుగా కొంత మందు ఎక్కించి, తరువాత ఆ యిరవికి వరుసగా 40,45 రోజులపాటు 5,2.5 మిల్లీ గ్రాములచొప్పున కండరాలలోకి ఈ పెరుగుదల హార్మోను ఎక్కించారు. మొదటి వ్యక్తి ముప్పాతిక అంగుళం, రెండవ వ్యక్తి బాదాపు ఒక అంగుళం ఆ చికిత్సా కాలంలో పెరిగారు. అంతేగాక వారి తూకం కూడా 11 పౌనులు పెరిగింది.

ఒక అంగుళం పెరుగుదల ఏమంత ఘన విజయంగా తోచక పోవచ్చును. కాని ఈ ప్రయోగానికి తీసుకొన్న ఇద్దరు వ్యక్తులలోనూ చాలా కాలం క్రితమే ఎదగడం నిలిచిపోయింది. అసలు కాలంలోనే ప్రాణాలని కల్గించకుండా ఇంకా ఎక్కువ పెరుగుదలను సాధించడం ఎంతవరకు సాధ్యమవుతుందో తేల్చేందుకు మరికొన్ని ప్రయోగాలు పశ్చిమ జర్మనీలో జరుపబోతున్నారు.

(యు. పి. యస్.)

(3 వ పేజీ తరువాయి)

రామమూర్తి ముఖ్య అతిథికి, 20 వేల ప్రజలకు స్వాగతం చెప్పారు.

ఎగ్జిబిషన్ కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. వీరకుమార్ సమగ్రమైన రిపోర్టును చదివారు.

యు. పి. గవర్నర్ శ్రీ బి. రామకృష్ణారావు తమ సందేశంలో ఆంధ్రప్రదేశులో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతాల్లో సమితి ఉత్పత్తులను విస్తరింపజేయాలని అన్నారు. మెట్పల్లి, వావిలాల, పోచంపల్లి, నారాయణపురం, చెందూరులలో సమితి కేంద్రములు కలవు. ఇతర జిల్లాలలో కేంద్రములు లేనిచోట ఇట్టి కేంద్రాలనే స్థాపించిన వసరంకూడా కలదని అన్నారు. సమితియొక్క, ఖాదీ పరిశ్రమయొక్క ఆదరణను, సహకారం, ఖాదీ పనివారలను రాష్ట్ర ప్రభుత్వానికి ఆకర్షించియుండవచ్చని ఆశించారు. ఇంకా బయటకర ప్రముఖ నాయకులుకూడా తమ సందేశాలను పంపించారు.

(యు. పి. యస్.)

ప్రకటన

పాలార్‌జంగ్ మ్యూజియంకు కావలసిన స్టీల్-కమ్ గ్లాస్ షో కేసులు (అంచనా ఖరీదు రు. 20,000/-) సప్లయి చేయుటకు దిగువ సంతకము చేసినవారు సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండర్లు సీల్డు కవరులోవుంచి పైన "స్టీల్ కమ్ గ్లాస్ షో కేసుల సప్లయికొరకేసమలు" అని వ్రాసి అట్టివాటిని దిగువ సంతకము చేసినవారికి 1-3-1962 సా॥ 3-30 గంటలవరకు తప్పక అందునట్లు పంపించవలెను. ఈ సందర్భమున పూర్తి వివరములు కోరే యెడల అసిస్టెంట్ డైరెక్టర్ పాలార్‌జంగ్ మ్యూజియం కార్యాలయములో 19-2-62 నుండి 28-2-1962 మధ్యన కార్యాలయపు వేళలు సా॥ 3 నుండి 5 గంటల మధ్యన రు. 2/- చెల్లించి దరఖాస్తుపైన పొందవచ్చును. కోరబడిన డిపాజిట్ పైకం రు. 500/- నగదు లేక పోస్టల్ ఆర్డర్ ద్వారా అకౌంట్స్ ఆఫీసర్, పాలార్‌జంగ్ మ్యూజియం పేర వ్రాసి దరఖాస్తు వెంట జతపరుచవలెను లేనియెడల టెండర్లు పరిశీలించబడవు. టెండరుదార్లు ఆర్డరుపొందిన తేదీనుండి 15 రోజులలోపు షో కేసులు సప్లయి చేయుటకు సిద్ధముగా వుండవలెను.

అసిస్టెంట్ డైరెక్టర్
పాలార్‌జంగ్ మ్యూజియం

ధర్మనిధి సహాయార్థం
హైద్రాబాద్ డన్‌లప్‌స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్
వారు సమర్పించుచున్న
గొప్ప వినోద కార్యక్రమము
మరియు పాండిచేరి కళికళామందిరం బృందముచే
నృత్య ప్రదర్శనం
హైద్రాబాదు గాంధీభవన్ థియేటర్ నందు
నేడు సా॥ 6-30 గంటలకు జరుపబడును.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్‌గారి ముఖ్య అతిథిగా ఆహ్వానించబడినది.
ప్రవేశ రుసుము: రు. 10/-, 5/-, 3/-.
టికెట్లు లభించు ప్రదేశములు:
(1) డన్‌లప్ స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్ పబ్లిక్ గార్డెన్ రోడ్, హైద్రాబాద్ 1.
(2) లక్ష్మీ సైకిల్ ఇంపోర్టింగ్ కం. మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్.
(3) పాయ్ ఆటోమొబైల్స్ మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్.
(4) షాజ్‌మహల్ హోటల్ అబిడ్ రోడ్, హైద్రాబాద్.
(5) రాజా సైకిల్ అండ్ మోటార్ వర్క్సు అబిడ్ రోడ్, హైద్రాబాద్.
(6) మోటార్ హౌస్ (ఇండియా) సికింద్రాబాద్ బజార్ హైద్రాబాద్.

అత్యంత ఆధునికమైన రేడియోను పెట్టుకోండి



నేషనల్ ఎక్కో
ట్రాన్సిస్టర్లుగల
మోడలు బి-751

పెద్ద అందమైన క్యాబినెట్!
ఎంతో శ్రావ్యమైన ధ్వని!
నేషనల్-ఎక్కో కంపెనివారి బ్యాటరీ మీద పనిచేసే ట్రాన్సిస్టర్లుగల బి-751 మోడలు, ట్రాన్సిస్టర్ సెట్ యొక్క సదుపాయములను మరియు ఒక పెద్ద రేడియో యొక్క శక్తి మరియు శ్రావ్యతలను కలిగి ఉంటుంది. మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో-డీలరునైనా దీనిని ఉచితముగా పెట్టమని వినండి.

మోడలు బి-751: 9 విధములుగా పని చేసే 3 ట్రాన్సిస్టర్లు మరియు 4 వాల్వులు. పియానో-కీ సెలెక్షన్‌గల 4 బ్యాండులు. మొబైల్ క్యాబినెట్. ధర రు. 430.00నెట. ఎక్సైజు డ్యూటీతో సహా.

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి...
అని మాన్‌సూనెట్ చేయబడినది
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి • మద్రాసు • కలకత్తా • పాట్నా • ఢిల్లీ • బెంగుళూరు • సికింద్రాబాదు
IWT.GRA 1398

ప్రత్యేకాధికారం పొందినవి మాత్రమే!
(1) కాళిదాస్ రేడియోస్ సుల్తాన్ బజార్, హైద్రాబాద్, ఫోన్: 4604
(2) కాళిదాస్ వి. ప్యాలెస్ 6842, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్
(3) హైదరాబాద్ రేడియో హౌస్, కోఠి రోడ్, ఫోన్: 4498
1938 నం॥ నుండి "

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం ఫిబ్రవరి 18

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమవివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7 30 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము ఆంధ్రవిభూతాం ఆస్థానేషు సంస్కృత సాహిత్యం: విద్వాన్ నగరరాజ్యే విసంగం (సంస్కృతం) సూరంపూడి భాస్కరరావు, 7-45 రత్నాకర్ వ్యాన్:సరోద్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8-35 సుబద్ధసంగీత్ 8-45 పిల్లలకుపాటలు, 9-00 ఇచ్ఛాంకేలియే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-30 బాల వినోదం పిల్లల కార్యక్రమము, 3-00 పాడుకా పట్టాభిషేకము సంగీత రూపకము, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 వాటిక (ఉర్దూ). 8-00 చిత్రసీమ, 8-30 కె.ఎం. బేగ్ తుమ్రీ, దాద్రా, 8-45 రత్నాకర్ వ్యాన్: సరోద్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రస్తుత విశేషం, 9-45 కె ఎం. బేగ్: తుమ్రీ, దాద్రా, 10-00 హైదరాబాద్ బి వలె 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ(4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె. 8-30 పద్మా గోపాలకృష్ణన్, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె. 2-10 వయొలిన్: లాల్‌గుడి జయరామన్, ద్వారం వెంకటస్వామి నాయుడు. 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పద్మాగోపాలకృష్ణన్ 8-00 హైదరాబాదు ఎ వలె, 9-15 రాగలహరి: ఆకాశవాణి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-00 వాద్యబృందం: ఆకాశవాణి వాద్య బృందం, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం రేవతీ రత్నస్వామి. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12.30 నందుల శ్రీరామమూర్తి. 1-00 అలీ హుస్సేన్ ఖాన్: శహనాయ్, 1-30 లలిత సంగీతం; కె.ఎస్. వీరరాఘవన్, 1-50 తె-వా 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 పాడుకా పట్టాభిషేకం సంగీతరూపకం (హైదరాబాద్ నుండి రిలే), 4-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కల్పలత- శ్రోతలు కోరిన పాటలు, 8-00 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, యెల్లాసోమన్న మృదంగం, 9-00 ఆం-వా 9-15 లలిత సంగీతం: కె ఎస్. వీరరాఘవన్, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 వాద్యసంగీతం, 10-00 నందుల శ్రీరామమూర్తి. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

డా॥ గిడుగు వేంకట సీతాపతి

డా॥ గిడుగు వేంకటసీతాపతిగారు 1885 జనవరి 28వ తేదీన జన్మించారు. వీరిది పండితవంశము వీరు ప్రఖ్యాత వ్యావహారిక భాషావాదులు శ్రీ శే॥ గిడుగు రామమూర్తిగారి జ్యేష్ఠ పుత్రులు.

వీరు మూడవ ఫారము చదువుతున్నప్పుడు పద్యరచనచేసి అనేక బహుమతులు సంపాదించినారు. మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసముచేసి 1905 లో బి. ఏ. అయినారు. తరువాత రాజమండ్రి ట్రెయినింగు కళాశాలలో యల్. టి. చదివారు. ఆ రోజులలోనే స్వాతంత్ర్యోద్యమములో పని చేశారు.

యల్. టి. పూర్తికాగానే ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు పిల్లలకు ఫొనెటిక్ స్క్రిప్టులో డైరెక్టు మెథడ్‌లో ఇంగ్లీషు చెప్పేవారు. ఈ పద్ధతిని గురించి ఆక్స్‌ఫర్డు ఎడ్యుకేషనల్ రిపోర్టులో కొన్ని వ్యాసాలు ప్రచురించారు. కొన్నాళ్ళు జయపురం హైస్కూలు హెడ్‌మాస్టర్‌గా పనిచేశారు.

ఒరిస్సా ప్రత్యేక రాష్ట్రముగా ఏర్పడినప్పుడు పర్లాకిమిడి తెలుగువారిదని "జాయింట్ పార్లమెంటరీ కమిటీ" వరకు వెళ్ళి వాదించారు. పర్లాకిమిడిలో కొంత భాగమైనా తెలుగువారికి దక్కిందంటే దానికి కారణము సీతాపతిగారే.

సవరలనుగురించి ఎన్నో పరిశోధనలు చేసి చాలా వ్యాసాలు "ఇండియన్ హిస్టారికల్ రీసెర్చి సొసైటి జర్నల్"లో ప్రచురించారు. ఈ వ్యాసాలు, సవరపాటలకు వీరు చేసిన అనువాదాలు వీరికి "ఇంటర్‌నేషనల్ అకాడమి" (వాషింగ్‌టన్) వారి డి. లిట్ బిరుదాన్ని సంపాదించినవి.

1948నుండి 1957 వరకు తెలుగు భాషా సమితి వారి విజ్ఞాన సర్వస్వ నిర్మాణ కార్యక్రమములో ప్రధాన సంగ్రాహకులుగాను, చరిత్ర- రాజకీయమనే మొదటి వాల్యూముకు సంపాదకులుగాను పనిచేశారు. వీరు రచించిన "తెలుగు ఛందోరీతులు" అనే గ్రంథానికి ఆంధ్ర సాహిత్య అకాడమీ వారి 2000 రూ. ల బహుమతి లభించింది.

తెలుగు బాలవాఙ్మయనిర్మాతలలో సీతాపతిగారు ముఖ్యులు. 1956 లో వీరి "బాలానంద గేయము" అకు కేంద్రప్రభుత్వ బహుమతి. 1958 లో "బాల వినోదగేయములకు" ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వబహుమతి లభించినవి. 1958 నుండి బాలసాహిత్య రచనాలయానికి ప్రభుత్వంవారు వీరిని డైరెక్టరుగా నియమిస్తున్నారు. 1958 నుండి సాహిత్య అకాడమీ తెలుగు సలహా సంఘంలో సభ్యులు.

వీరు ప్రస్తుతం ఆంగ్లంలో "ఆంధ్ర సాహిత్య చరిత్ర" "తెలుగుభాషా చరిత్ర-వ్యాకరణ చరిత్ర" అనేగ్రంథాలను, తెలుగులో "గురుజాడ వేంకట అప్పారావుగారి జీవిత చరిత్ర-సాహిత్యం" అనేగ్రంథాలను రచిస్తున్నారు. ఇవి కాక తెలుగులో ప్రబంధాలలోని మంచి మంచి పద్యాలను సంస్కృతములో శ్లోకాలుగా అనువదిస్తున్నారు. క్షేత్రయ్య పదాలను సంస్కృతంలో గేయాలుగా రచిస్తున్నారు.

—శ్రీ ఎ. సాంబశివరావు

(డాక్టర్ గిడుగు వేంకట సీతాపతి సన్మాన సంఘం తరపున సీతాపతి 78 వ జన్మదినోత్సవ సందర్భమున 17 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్ భవనంలో ఆచార్య శ్రీరాయప్రోలునుబ్బారావు అధ్యక్షతన జరుగనున్న సన్మానోత్సవ సందర్భంగా ప్రకటితం—సం॥)

పోటీచేస్తున్న అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

జనసంఘ్ 77, స్వతంత్ర 259, సోషలిస్టులు 188, హిందూమహాసభ 24, రామరాజ్యపరిషత్తు 42, జార్ ఖండ్ 75

గుజరాత్:- కాంగ్రెసు 154 కమ్యూనిస్టు 1, ప్రజాసోషలిస్టు పార్టీ 53, జనసంఘ్ 22, స్వతంత్ర 106, రిపబ్లికన్ 12, హిందూ మహాసభ 11, రామరాజ్య పరిషత్తు 2.

మధ్యప్రదేశ్:- కాంగ్రెసు 255, కమ్యూనిస్టులు 43 ప్రజాసోషలిస్టు పార్టీ 14, జనసంఘ్ 195. స్వతంత్ర 43, సోషలిస్టులు 86, రిపబ్లికన్ 38, హిందూ మహాసభ 50, రామరాజ్య పరిషత్తు 73,

మద్రాసు:- కాంగ్రెసు 215, కమ్యూనిస్టులు 69 ప్రజా సోషలిస్టు పార్టీ 21, జనసంఘ్ 4 స్వతంత్ర 94, సోషలిస్టులు 7, రిపబ్లికన్ 8, ఫార్వర్డు బ్లాకు 6, ద్రవిడమున్నేత్రకజగం 142.

మహారాష్ట్ర:- కాంగ్రెసు 268, కమ్యూనిస్టులు 56, ప్రజా సోషలిస్టు పార్టీ 101. జనసంఘ్ 128, స్వతంత్ర 89 సోషలిస్టులు 15; రిపబ్లికన్ 66. హిందూ మహాసభ 7, రామరాజ్య పరిషత్తు 10, పెజంట్సు అండ్ వర్కర్సు 79.

మైసూరు:- కాంగ్రెసు 206. కమ్యూనిస్టులు 31, ప్రజా సోషలిస్టు పార్టీ 84. జనసంఘ్ 68, స్వతంత్ర 59 సోషలిస్టులు 9, రిపబ్లికన్ 19.

పంజాబు:- కాంగ్రెసు 154. కమ్యూనిస్టులు 47, ప్రజా సోషలిస్టు పార్టీ 10, జనసంఘ్ 80, స్వతంత్ర 43; సోషలిస్టులు 8, రిపబ్లికన్ 26, హిందూ మహాసభ 1, రామరాజ్య పరిషత్తు 4, అకాలీదళ్ 48.

రాజస్థాన్:- కాంగ్రెసు 175. కమ్యూనిస్టులు 45, ప్రజాసోషలిస్టు పార్టీ 24, జనసంఘ్ 94, స్వతంత్ర 90, సోషలిస్టులు 40, రిపబ్లికన్ 23, హిందూ మహాసభ 46.

ఉత్తరప్రదేశ్:- కాంగ్రెసు 429, కమ్యూనిస్టులు 145, ప్రజాసోషలిస్టులు 285, జనసంఘ్ 377. స్వతంత్ర 167, సోషలిస్టులు 268, రిపబ్లికన్ 126, హిందూ మహాసభ 78, రామరాజ్య పరిషత్తు 43.

పశ్చిమబెంగాల్:- కాంగ్రెసు 251 కమ్యూనిస్టులు 46, ప్రజాసోషలిస్టు పార్టీ 87, జనసంఘ్ 25, స్వతంత్ర 24 సోషలిస్టులు 7; హిందూమహాసభ 29; ఫార్వర్డు బ్లాకు 34.

జమ్మూ; కాశ్మీర్:- ప్రజాసోషలిస్టు పార్టీ 6; నేషనల్ కాన్ఫరెన్సు అకాలీదళ్ 2; డెమోక్రటిక్ నేషనల్ కాన్ఫరెన్సు 18; ప్రజా పరిషత్తు 25; హరిజన మండల్ 11.

—...

ఎన్నికలలో కాంగ్రెసు విజయం

మోమిన్ల తోడ్పాటు, రోడ్డు, రవాణా నిర్వహణ సంస్థల సహకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

వెనుకబడ్డ ముస్లిం వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మోమిన్ జాయకుడు కాశింఅలీ ఆలీద నగరంలోని మోతీ గల్లీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ హైదరాబాదులో జరుగనున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే ఓటు చేయవలసిందని ముస్లిములకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు రాష్ట్రంలో పోలీసు చర్య ముగిసిన తర్వాత మజ్లిస్ సంస్థకు చెందినవారు అక్కడ నివసిస్తున్న పేదరికంతో వెనుకబడ్డ ముస్లింవర్గాలను వారి ఖర్మానికి వారిని వదలివేసి వెళ్ళిపోయిన పిమ్మట డా॥ జి. ఎస్. మేల్కోటే యీ పీడిత ప్రజానీకంపట్ల సానుభూతి వహించి వీరెదుర్కొన్న యిబ్బందులను, సమస్యలను సర్దుబాటు చేయుటకు యెంతో కృషి చేసిన వ్యక్తియని పేర్కొంటూ ఆయన సేవానిరతిని మోమిన్ జాయకుడు కాశింఅలీ ఆలీదీ ప్రస్తుతించారు. కుల, మత ప్రసక్తిని ఎన్నికలలో తీసుకురావడం మహాపాపం చేసినట్లే కాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ముస్లిం లందరూ పూర్తిగా కాంగ్రెస్‌ను బలపరచుటకై యీ యెన్నికలలో పార్లమెంటు, అసెంబ్లీకి ఆ సంస్థ తరపున పోటీ చేస్తున్న డా॥ మేల్కోటేలాంటి అభ్యర్థులకు ఓటు చేయాలని సభలో విజ్ఞప్తి చేశారాయన.

హైదరాబాదు నగరంలో రోడ్డు, రవాణా సంస్థల నిర్వాహకులు, రవాణా సిబ్బంది హైదరాబాదునుంచి పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికలలో పోటీ చేస్తున్న డా॥ జి. ఎస్. మేల్కోటేకు ఓటు చేయ నిశ్చయించారు.

హైదరాబాదు మోటార్ యూనియన్ కార్యదర్శి కుర్షీద్ హసన్ అధ్యక్షతన యీ నెల 13న జరిగిన వివిధ రోడ్డు, రవాణా సంస్థల ప్రతినిధుల సమావేశంలో పై నిర్ణయము తీసుకోబడినది. ఈ సమావేశంలో కాంపల్లి, ఫీల్‌ఖానా, అఫ్జల్‌గంజ్ ప్రాంతాలకు చెందిన వివిధరోడ్డు, రవాణా సంస్థల సభ్యులు పాల్గొన్నారు. డా॥ మేల్కోటే యీ సందర్భంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన యీ 15 యేండ్లలో దేశములో సాధించిన అభివృద్ధిని వివరించారు. నవాబు మీర్ అహ్మద్ అలీఖాన్, ఇందర్‌పాల్‌సింగ్, మౌలానా అబూ యూనుఫ్ సభలో ప్రసంగించారు.

కుర్షీద్ హసన్ తమ ప్రసంగంలో రోడ్డు, రవాణా నిర్వాహక సంస్థలు అనేక ఇబ్బందులను యెదుర్కొంటున్నాయని చెప్పారు. కేవలతుగా యెన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపర్చాలని సభికులకు విజ్ఞప్తి చేస్తూ రవాణా నిర్వాహకుల విషయము తగు శ్రద్ధ తీసుకొని కృషి చేస్తున్న శ్రీ మేల్కోటేకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెసుకు మెజారిటీ

(మొదటిపేజీ తరువాయి)

ఇక ఉత్తర నియోజకవర్గంలో శ్రీ మరుపిళ్ళచిట్టికి శ్రీతమ్మిన పోతరాజు (కమ్యూనిస్టు) పోటీ బహుశాలముగా వున్నది శ్రీచిట్టికికూడా కొద్ది అనారోగ్యం వున్నా లెక్క చేయకుండా తిరుగుతున్నారు.

ఇక ప్రక్కన మైలవరం వున్నది. అక్కడ శ్రీవెల్లంకి విశ్వేశ్వరరావు, (కమ్యూనిస్టు) శ్రీ పెదర్ల వెంకట సుబ్బయ్య (కాం) మరో జనసంఘం అభ్యర్థిపోటీచేస్తూనాడు శ్రీపెదర్ల వెంకట సుబ్బయ్య ఇక్కడ ఈసారి గెలుపు సాధించవచ్చును. తిరువూరులో ఇదివరకు తండ్రి శ్రీ పేట బాపయ్య, కుమారుడు శ్రీ పేట రామారావు కాంగ్రెసు- కమ్యూనిస్టు అభ్యర్థులుగా పోటీచేసేవారు. ఈసారికమ్యూనిస్టులు అభ్యర్థిని మార్చారు. ఇక్కడ కూడా ఒక జనసంఘం అభ్యర్థివున్నాడు. అయినా శ్రీ పేటబాపయ్యకు ఈసారి కూడా జయం తథ్యమని భావిస్తున్నారు. నందిగామలో శ్రీబండి తిరపతయ్య కాంగ్రెసు అభ్యర్థి. ఈయన చాలా కాలముగా కాంగ్రెసును నమ్ముకున్న కార్యకర్త- కృష్ణా జిల్లా మార్కెట్ కమిటీ అధ్యక్షుడుగావుండేవారు. ఆయన తన ప్రచారం చాలా కాలం క్రిందటనే ప్రారంభించారు. అయితే కమ్యూనిస్టు అభ్యర్థి ఇక్కడ తక్కువవాడు కాదు. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు- అయితే వాళ్ళకు మధ్యగా స్వతంత్రపార్టీ అభ్యర్థి ఒకరు వచ్చారు. ఆయన పార్టీకి కొత్త రాజకీయాలకు కొత్తపేరు. శ్రీకనుపర్తి చిన జోగయ్య. పోతేఇక్కడ మరో స్వతంత్రుడు ఉన్నా లెక్కలేదు. జగ్గయ్యపేటలో శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు కాంగ్రెసు: శ్రీ ఇస్లామక్ రమణనాయక్ స్వతంత్రపార్టీలమధ్య జయాపజయాలు సమానముగా వున్నాయి. ఇది రిజర్వుస్థానం అందుకని అది ఆ రిజర్వువోటర్లే తేల్చాలి. అన్యకులాలవారికి అంత ఆసక్తి కనిపించడంలేదు.

నూజివీడులో కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మేకారంగయ్య ప్రాపారావు గెలుపుఖాయం- అయితే ప్రత్యర్థి శ్రీ దాసరినాగభూషణము (కమ్యూనిస్టు) కూడా తీవ్రప్రచారం చేస్తున్నాడు, అయినా లాభంలేదు.

గన్నవరం నియోజకవర్గంలో పూర్వము శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రతినిధిగా ఉన్నారు. అయితే యీసారి ఆయనపనిఅంతబాగాలేదు. మొదట్లోఏమోఅనుకున్న కాంగ్రెస్ ఇప్పుడు అక్కడ జయపరాజయాలు ఎగుం చేసింది. ఇంకా కమ్యూనిస్టులు ప్రతిష్ఠతోసము ఏంచేస్తారో చూడాలి.

ఉయ్యూరులో కాంగ్రెసు యోధుడు శ్రీ కాశాని వెంకటరత్నంతో కమ్యూనిస్టు శ్రీ కడియాలగోపాలరావు పోటీ చేస్తున్నారు. యిందులో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ కొడాలి ఉమామహేశ్వరరావు ఒకరున్నారు. జనసంఘం తరపున శ్రీ రామచంద్రరావుకూడా ప్రచారము తీవ్రముగా చేస్తున్నారు.

వీరు ఉయ్యూరు పాలిటెక్నిక్ పున స్థాపనావిషయంకూడాతిరగతోడారు. పోటీ తీవ్రంగావుంది. పార్టీలు డబ్బు విరజిమ్ముతున్నారు. అయినా కాశాని గెల్పుతప్పదు.

కంకిపాడులో శ్రీ చెన్నుపాటిరామకోటయ్య, కాంగ్రెసుఅభ్యర్థి-స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ ఆడుసుమిల్లి దుర్గాప్రసాదరావు, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మైనేని లక్ష్మణస్వామి పోటీచేస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థికి మెజార్టీరావచ్చును. గుడివాడలో శ్రీ వేములకూర్మయ్య పోటీ చేస్తున్నారు. ఆయనతో కమ్యూనిస్టు అభ్యర్థి గంజిరామారావుపోటీచేస్తున్నారు. ముదినేపల్లిలో మూడు పార్టీలు పోటీ చేస్తున్నాయి. కమ్యూనిస్టుపార్టీ మాత్రం స్వతంత్రుడైన శ్రీ కాజ రామనాథాన్ని బలపరుస్తున్నది. కాంగ్రెసుపార్టీ అభ్యర్థి శ్రీఅప్పన హనుమంతరావు- స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ లక్ష్మణరావు యెవరికి ఎవరూ తీసిపోరు.

మల్లేశ్వరం నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థిఇప్పటి శాసనసభ్యుడూ అయిన శ్రీపిన్నింటి పమిదేశ్వరరావు తిరిగి ఎన్నిక కాగలరు. బందరులోఅన్ని పార్టీలు పోటీచేస్తున్నాయి. కాంగ్రెసు శాసనసభ్యుడు డాక్టర్ ఆర్. అచ్యుతరామయ్య, స్వతంత్రపార్టీ అభ్యర్థి పోతరాజు చలపతిరావు వీరిద్దరు స్నేహితులు కూడా-కమ్యూనిస్టులు శ్రీ పెదసింగు లక్ష్మణరావును బలపరుస్తున్నారు. ఇక్కడ జనసంఘం తరపున సచివశివరావు, ప్రజా పార్టీ తరపున శ్రీ నిమ్మగడ్డ గురుమూర్తి కూడా వున్నారు. అవనిగడ్డముఖ్యమైన స్థానం. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్-ఆర్. వై. శివరామప్రసాద్ బహద్దూర్ పోటీ చేస్తున్నారు (కాంగ్రెసు). వారికి కమ్యూనిస్టు పోటీ ననశబుచ్చిరోటయ్య - జనసంఘం అభ్యర్థి కూడా ఉన్నారు. అయినా రాజాగారి గెలుపు తప్పదు- కైకలూరులో కాంగ్రెస్ ప్రచారము శ్రీ కమ్మిలి అప్పారావు తరపున ముమ్మరంగా ఉంది. పోటీ దార్లప్రచారం అంతగా లేదు.

లోక్ సభ నియోజకవర్గాలు ఇక్కడ 3. విజయవాడలో ప్రఖ్యాత ఇంజనీరు శ్రీ కానూరి లక్ష్మణరావు కాంగ్రెసు అభ్యర్థి - వీరికి యెన్నికలు కొత్త అయినా ప్రభుత్వ ఉన్నతోద్యోగిగా పనిచేసినవారు గనుక పథకం ప్రకారం ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటిపార్లమెంటుసభ్యురాలు శ్రీమతి అచ్చమాంబ సహాయపడుతున్నా వీరికి పరిశ్వర్థులు ఇద్దరు వున్నారు. కమ్యూనిస్టు అభ్యర్థి వీరిబంధువే శ్రీనండూరి ప్రసాదరావు- మరో ప్రత్యర్థి జనసంఘం అభ్యర్థి శ్రీ బోను వెంకటేశ్వరరావు - ఇక్కడ డాక్టర్ రావు గెలుపులో సందేహం లేదు.

గుడివాడలో శ్రీ మాగంటి అంకినీడు కాంగ్రెసు అభ్యర్థి - కమ్యూనిస్టు శ్రీ వై. వి. కృష్ణారావు- జనసంఘం అభ్యర్థి శ్రీ పేయ్యేటి వెంకటరావు- స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ కోగంటి వున్నారు. గెలుపు కమ్యూనిస్టు కాంగ్రెసుల మధ్య వుంటుంది.

బందరులో ఇప్పటి కాంగ్రెసు సభ్యుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు తనకుఇష్టంలేకపోయినా పెద్దల సలహాపై పోటీ చేస్తున్నాడు. ఈయనకు స్వతంత్రపార్టీ తరపున శ్రీ గాదిరెడ్డి హనుమంతరావు- ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ లంకసుందరం (జర్నలిస్టు) మరో ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ మండలి వెంకటస్వామి పోటీగా వున్నారు.

అయితే గెలుపు వెంకటస్వామి, వెంకట కృష్ణరావు గార్లలో ఎవర్నో వరించవచ్చును.

ఏదిఏమైనా ఈ జిల్లా లో 1955 నాటి పరిస్థితి పునరావృత్తం కాకుండా కాంగ్రెసు వాదులు ఐక్యత చూపుతున్నారు. కార్యకర్తలు సమీకరించుకోబడుతున్నారు. అందుకు ఈజిల్లాలో జరిగిన అగ్రనాయకుల పర్యటనకూడా దోహద పడింది.

—...

మంచిర్యాలలో కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం

హైదరాబాద్, ఫిబ్ర 16

మంచిర్యాలకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారార్థమై నేడు రాష్ట్రఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి రాగా 200 ఎద్దులతో పెద్ద ఊరేగింపు తీయబడింది. ఈ నియోజకవర్గములో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. వి. నరసింగరావుకు పోటీగా ఇండిపెండెంటు శ్రీ పీతాంబరరావు నిలబడుతున్నారు శ్రీ కె వి. రంగారెడ్డిగారు. ఈసాయంత్రం జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటువేసి ప్రజాసంక్షేమానికి ప్రజలు తోడ్పడాలని సుస్థిర ప్రభుత్వాన్ని కాంక్షించే వారంతా కాంగ్రెస్‌నే బలపరచాలని కోరారు. ఈ సభకు మూడు నాల్గు వేల ప్రజలు హాజరయినారు.

ఈ మధ్యాహ్నం జీప్ కారులో కాంగ్రెస్ కార్యకర్తలు మంచిర్యాల పట్టణ వీధులలో తిరిగి ప్రచారంచేస్తుండగా ఇండిపెండెంట్ అభ్యర్థి మరియు అతని అనుయాయులు ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేశారని పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేయబడిందని తెలుస్తున్నది. దెబ్బలు తిన్న కాంగ్రెస్ కార్యకర్తలలో ఒకరు స్పృహతప్పి పడిపోయినారు.

(మా. వి.)

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

తిరుపతి, ఫిబ్ర 16

ఉత్కళ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ పారిజాకు నిన్న జరిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఐదవవార్షిక స్నాతకోత్సవంలో డా॥ ఆఫ్ సైన్సు గౌరవపట్టాన్ని ఇచ్చారు. ఇంకా డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి ముదలియార్ ద్వారంవెంకటస్వామి నాయుడు కాళీకృష్ణాచార్యులు ఎల్. కె. గోవిందరాజులునాయుడులకు గౌరవ డాక్టరేటులు ఇవ్వబడినవి.

...—

స్థానిక సంస్థల ఉద్యోగులకు అక్కౌంటు పరీక్ష

హైదరాబాదు, ఫిబ్ర 16

స్థానిక సంస్థల ఉద్యోగులకు 1962 ఏప్రిల్‌లో అక్కౌంటు పరీక్ష జరుగుతుంది. హైదరాబాదులోని ప్రభుత్వ పరీక్షల కమీషనర్ కార్యాలయంలో 1962 మార్చి 5వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరిస్తారు రూ. 1/- విలంబనరుసుముతో మార్చి 15వ తేదీవరకూ దరఖాస్తులను దాఖలు చేయవచ్చు. నిర్ణీత గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించరు.

—

పోలీస్ స్టేషన్‌పై దాడి

మద్రాస్, ఫిబ్రవరి 16

తిరుచికి 18 మైళ్ళు ఉత్తరానగల సిరుగమూర్ పోలీస్‌స్టేషన్‌పై ఒక సాయుధమూక గతరాత్రి దాడి చేసి ఆరు ఉక్కుటోపీలను కొన్నిరౌండ్ల మందుగుండుసామగ్రిని అపహరించింది. వీరు జరిపినదాడిలో ఒక పబ్లిసెక్టర్ ఒకరైటర్ గాయపడినారు.

ఆలిండియా రేడియో

విజయవాడ స్టేషన్‌లో తెలుగు స్పీకెన్- వర్డ్ అసిస్టెంట్ ప్రొడ్యూసర్ పదవికి ఆలిండియా రేడియోచే దరఖాస్తులు కోరబడుచున్నవి.

యోగ్యతలు: 1. మంచి భాషాజ్ఞానము, గుర్తించబడిన యూనివర్సిటి నుండి డిగ్రి వున్న యెడల ప్రాధాన్యత 2, తెలుగు వాఙ్మయములో ప్రత్యేక శ్రద్ధ మరియు సాధారణ సాంస్కృతిక రంగములలో అభిలాష. III జర్నల్స్, మ్యాగజైన్లలో ప్రచురణకు మరియు ప్రసారములకు తెలుగులో వ్యాసములు, కథలు, కథానికలు, వ్రాయుటలో అనుభవము మరియు/ ఆలిండియా రేడియోలో వ్యాసరచన కార్యక్రమములలో పాల్గొనుటలో అనుభవము కలిగి యుండవలెను.

ప్రొబేషన్ కాలములో కాక ఏవిధమునుండియైన 8 మాసముల నోటీసుపై విరమింపవగుచు 6 మాసముల ప్రొబేషన్‌తో స్టాఫ్ ఆర్టిస్టుగా ఒక సంవత్సరము నుండి 8 సంవత్సరములు, తిరిగిపొడిగించుకొను కంట్రాక్టుపైన నియామకము వుండును. ఏవిధమైన నోటీసు మరియు ఏవిధమైన కారణము చూపక ఆలిండియా రేడియోచే కంట్రాక్టురద్దుచేయబడును. అభ్యర్థి ఆలిండియా రేడియోలోని ఎస్టేషన్‌కైన మార్చబడును. విద్యాయోగ్యతలను బట్టి అన్నికలుపుకొని నెలకు రు. 800/- నుండి రు. 600/- శ్రేణిలో వేతనము వుండును. 1962 జనవరి 1 వ తేదీకి 25 సంవత్సరములు పూర్తయి, 45 సంవత్సరములు నిండని వయస్సు కలిగి యుండవలెను. మంచి విద్యాయోగ్యతలు గలిగియున్న వారి విషయములో రెండవ వయఃపరిమితి సడలింపబడునుఈసందర్భమునఇంటర్ వ్యూలేక వ్రాతపరీక్షకు, హైదరాబాద్ లేక పేర్కొనబడే ఏ యితర ప్రదేశమునకైన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై హాజరుకావలెను.

ప్రభుత్వోద్యోగులు కూడా దరఖాస్తు చేయుటకు అర్హులు. అయితే ఎంపిక చేసుకొనే యెడల ప్రస్తుతమువున్న పదవిలో వుండుటకు వీలులేదు మరియు అట్టివారు ఆలిండియా రేడియోలో నియామకము జరుగుటకు పూర్వమే రాజీనామా యివ్వవలసి యుండును.

అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి చిరునామా తెల్ల కాగితముమీద ఇస్తూవయస్సు, విద్యాయోగ్యతలు పూర్వానుభవము, వుండేయెడల ప్రస్తుతపు ఉద్యోగపు స్వభావము మరియు పూర్తిపోస్టల్ అడ్రస్ మున్నగు వివరముల పేర్కొనవలెను.

దరఖాస్తులు స్టేషన్ డైరెక్టర్, ఆలిండియా రేడియో హైదరాబాద్‌కు 10-3-1962 లోపున అందజేయవలెను.

DA- 658 (4)/61

మద్రాస్ రాష్ట్రంలో నేటినుండి పోలింగ్ ప్రారంభం

బొంబాయి, ఫిబ్రవరి 16

భారత దేశంలో జరుగుతున్న 3 వ జనరల్ ఎన్నికల సందర్భంగా రేపు మద్రాస్ రాష్ట్రంలో పదకొండులోక సభ ఏబదినాల్గు శాసన సభ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది- పశ్చిమ బెంగాల్‌లో 12 ఆ సెంబ్లీ మరియు ఏడు లోక సభ నియోజకవర్గాలలో గూడా రేపు పోలింగ్ జర్గుతుంది.

మద్రాస్ రాష్ట్రంలో రేపు జరిగే పోలింగులో 49 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు- ఈ నియోజకవర్గములో లోక సభ స్థానాలకై 48 అభ్యర్థులుఅసెంబ్లీ స్థానాలకై 204 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

—

హైద్రాబాదు జిల్లాలోని రోడ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 16

హైదరాబాదు జిల్లా పరిషత్‌లోని 8 బ్లాకులలో వున్న ఇదిపరకటి జిల్లా లోర్డుల రోడ్ల నిర్వాహణకై హైదరాబాదు జిల్లా పరిషత్ ఐదవ స్థాయి సంఘం ఆర్థిక కేటాయింపు నామోదించింది. జిల్లాలోని సమితులకు కొత